ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 4 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 75 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బెంగళూరు పోలీసుల అదుపులో నటి హేమ

రేవ్ పార్టీ కేసులో అరెస్ట్ చేసినట్లు సమాచారం



● 2లో

# నేడే కౌంటింగ్

## తెలంగాణాలో కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

## ఉదయం 8గంటలకు కౌంటింగ్ మొదలు





**హైదరాబాద్,జూన్3(అక్షరం న్యూస్):**

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేసారు. మంగళవారం తెలంగాణ సహా దేశవ్యాప్తంగా ఉదయం 8 గంటలకు కౌంటిగ్ స్టార్ట్ అవుతుంది. 17 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపును పకడ్బందీగా చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 34 ప్రదేశాల్లో కౌటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. తెలంగాణలో 49 మంది అజర్వర్ల, 2440 మైక్రో అబ్జర్వర్లను ఎన్నికల సంఘం నియమించింది. వీళ్లకు సహాయం చేసేందుకు పదివేల మంది సిబ్బందిని ఈసీ నియమించింది. వీళ్లతోపాటు మరికొందర్ని అదనంగా నియమించారు. అవసరమైనప్పుడు వారి సేవలను కూడా వినియోగించుకుంటారు. తెలంగాణలో ఎక్కువ రౌండ్లు చొప్పదండి, దేవరకొండ యాకూత్పుర లో

మిగతా 2లో..

## ఏపీలో ఫలితాలపై

# సర్వత్రా ఉత్కంఠ

అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కా చర్యలు

కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీగా బలగాల మొహరింపు

మద్యం దుకాణాల మూసివేతకు ఆదేశాలు



**హైదరాబాద్,జూన్3(అక్షరం న్యూస్):**

దేశవ్యాప్తంగా మంగళవారం కౌంటింగ్ జరగనుంది.. సాయంత్రం నాటికి పూర్తిస్థాయిలో ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ఓట్ల లెక్కింపు ఉత్కంఠ రేపుతోంది.. అయతే.. ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన హింసతో ఏపీవ్యాప్తంగా పెద్దఎత్తున కేంద్ర బలగాల మోహరించారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్భందీగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో కౌటింగ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కా చర్యలు చేపట్టారు. భారీగా బలగాలను మొహరించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్‌లు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నారు. అంతేకాకుండా.. సీఎం జగన్, చంద్రబాబు నివాసాలు, పార్టీల ఆఫీసుల దగ్గర

మిగతా 2లో..

## ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియ

ఈ ఎన్నికల్లో ఓటేసిన 64.2 కోట్ల మంది భారతీయులు

ఓటేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపిన ఇసి

31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగం

మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్




● 2లో


# భారీగా పెరిగిన టోల్ చార్జీలు

## టోల్ రహిత హామీలు బుట్టదాఖలు

## అమలుకు నోచుకోని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ

న్యూఢిల్లీ,జూన్3: వాహనదారులకు అలర్ట్.. టోల్ ఛార్జీలు భారీగా పెరిగాయి. దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలు సగటున 5 శాతం పెరిగాయి. పెరిగిన ధరలు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే.. పెరిగిన టోల్ రేట్లు మార్చి 31, 2025 వరకు అమల్లో ఉంటాయి. టోల్ ఛార్జీలు లేకుండా చేస్తామన్న కేంద్రమంత్రి నితౌఇని గడ్కరీ హామీలు అమలు కావడం లేదు. రహదారులను విస్తరిస్తున్నందున భారం తప్పడం లేదన్నారు. కార్లు,

మిగతా 2లో..




# తెలంగాణలో ప్రవేశించిన రుతుపవనాలు

## మూడ్రోజుల పాటు భారీ వర్షాలు

**హైదరాబాద్,జూన్3(అక్షరం న్యూస్):**

తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. నాగర్‌కర్నూల్, గద్వాల్, నల్గొండలో ప్రవేశించడంతో పాటు రాష్ట్రంలో చురుగ్గా కదులుతున్నాయి. సాధారణంగా జూన్ రెండో వారంలో తెలంగాణకు రుతుపవనాలు వస్తుంటాయి. ఈ ఏడాది వారం రోజుల ముందే వీటి ఆగమనం జరిగింది. ఈసారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉపరితల ఆవర్తనం కారణంగా సోమవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని చెప్పారు. మంగళవారం నుంచి

మిగతా 2లో..




# నల్లగొండ వాటర్ ట్యాంక్‌లో మృతదేహం

పదిరోజులుగా అదేనీటిని తాగి పట్టణ ప్రజలు

తప్పిపోయిన ఆవుల వంశీ బాడీగా గుర్తింపు

ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్న కెటిఆర్




● 2లో

# కవిత జ్యుడిషియల్ కస్టడీ 7వరకు పొడిగింపు

## లిక్కర్ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం, ఛార్జిషీటులో పేర్కొన్న ఇడి

న్యూఢిల్లీ,జూన్3: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 7వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. మళ్లీ తిరిగి జూన్ 7న కవితపై సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నది. మరోవైపు ఈడీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను జులై 3 వరకు న్యాయస్థానం పొడిగించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో కీలక అంశాలను కోర్టు ముందు ఉంచింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ పలు అభియోగాలు మోపింది. ఈ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఈడీ పేర్కొంది. రూ.192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. రూ. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చినట్లు చెప్పింది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని ఈడీ పేర్కొంది. అయితే శరత్ చంద్రారెడ్డి , అమిత్ అరోరా, అరుణ్ పిళ్ళై, మనీష్ సిసోడియా, మాగుంట రాఘువరెడ్డి , మాగుంట కంపెనీ అగ్రో ఫోమ్స్‌లను చార్జ్‌షీట్‌లో చేర్చింది. మొదటగా సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్

మిగతా 2లో..



# ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియ

న్యూఢిల్లీ,జూన్3: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 64.2 కోట్ల మంది ఓటు వేయడంతో మనం ప్రపంచ రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. మంగళవారం వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసింది. ఎన్నికల ముగింపుపై ఈసీ ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలో చరిత్రాత్మక ఎన్నికలు జరిగాయని రాజీవ్‌కుమార్ అన్నారు. ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఓటేసిన ప్రతి ఒక్కరికీ మేం ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్, మహిళా ఓటర్లకు సెల్యూట్ చేశారు. దేశవ్యాప్తంగా 64.20 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని సీఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ అని పేర్కొన్నారు. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ అని చెప్పారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారని తెలిపారు. 31.2 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. ఈ ఎన్నికలను 68,763 బృందాలు పర్యవేక్షించాయని.. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4 లక్షల వాహనాలను ఉపయోగించామని తెలిపారు. 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదని చెప్పారు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కి తగ్గిందన్నారు. అందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల పోలింగ్ జరిగిందని తెలిపారు.

గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైందని సీఈసీ తెలిపారు. అక్కడ 58.58 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇక ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నామని వెల్లడించారు. రూ.10వేల కోట్ల నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయని పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ కావడం విశేషం.

ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారు. 31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ నేపథ్యంలో మహిళా ఓటర్లకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల పక్రియ ఇదే. 1.5కోట్ల మంది పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించారు. 68,763 బృందాలు ఈ ఎన్నికలను పర్యవేక్షించాయి. 135 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చాం. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4లక్షల వాహనాలను ఉపయోగించాం. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కు తగ్గింది. ఇందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల రీపోలింగ్ జరిగింది. గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. మొత్తం అక్కడ 58.58శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కశ్మీర్ లోయలో 51.05శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నాం. రూ.10వేల కోట్ల విలువైన నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. 2019లో ఈ సంఖ్య రూ.3,500కోట్లుగా ఉంది. ఈ ఎన్నికల సమయంలో సీ-విజిల్ యాప్‌లో 4.56 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 99.9శాతం ఫిర్యాదులను పరిష్కరించాం. ఇందులో 87.5శాతం వాటికి 100 నిమిషాల్లోపే పరిష్కారం చూపాం. డీప్‌ఫేక్ వీడియోలను నిలువరించాం. ఇక, జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపుపై ఈసీ స్పందించారు. కౌంటింగ్ పక్రియ చాలా పటిష్ఠంగా జరగనున్నట్లు తెలిపారు.

## ఏపీలో ఫలితాలపై
# సర్వత్రా ఉత్కంఠ

భద్రత పెంచారు. ఏపీవ్యాప్తంగా కొనసాగుతున్న కార్డన్ సెర్చ్ నిర్వహించి.. రౌడీషీటర్ల బైండోవర్, పలువురిపై నగర బహిష్కరణ వేటు వేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. కౌంటింగ్ తర్వాత కూడా 20 కంపెనీల బలగాలతో భద్రతను ఏర్పాటు చేశారు. పోలింగ్ రోజున జరిగిన అల్లర్లు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఏపీలో కౌంటింగ్‌కు దాదాపు 90వేల మందిని మోహరించింది ఈసీ. సుమారు 60వేల మంది సివిల్ పోలీసులను? 8వేల మంది సాయుధ బలగాలను మరో 20వేల మంది సిబ్బందిని రంగం లోకి దించింది. 45వేల 960మంది ఏపీ స్టేట్ పోలీసులకు తోడుగా 3500మంది కర్నాటక పోలీసులు, 4500 మంది తమిళనాడు పోలీసులు రేపు బందోబస్తులో ఉండనున్నారు. అలాగే, 1622మంది హోంగార్డులు, 3366మంది ఇతర పోలీస్ సిబ్బంది కౌంటింగ్ సెక్యూరిటీ విధుల్లో ఉంటారు. వీళ్లకు తోడుగా మరో 18,609మందిని మోహరించింది ఈసీ. ఇందులో 3010మంది ఎన్‌సీసీ, 13వేల739మంది ఎన్ఎస్ఎస్ సిబ్బంది, 1614మంది ఎక్స్ సర్వీస్‌మెన్, 246మంది రిటైర్డ్ పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 375 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఉదయం 8:30కి ఈవీఎమ్స్ కౌంటింగ్ ప్రారంభంకానుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్‌కు 350 హాల్స్ ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు 75 హాల్స్ ఏర్పాటు చేశారు. అభ్యర్థుల సమక్షంలో ఇవాళ ఎన్నికల అధికారులు స్టాం÷-రగ్ రూమ్స్‌ను తెరవనున్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించనున్నారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. రేపు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేయడంతోపాటు.. మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్ చేయనున్నారు. అయితే.. కొన్ని జిల్లాల్లో బుధవారం వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు. ఫలితాల ప్రకటన తర్వాత ఊరేగింపులు, ర్యాలీలకు ఈసీ అనుమతి నిరాకరించింది.

# భారీగా పెరిగిన టోల్ చార్జీలు

జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా.. బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు పెరిగాయి. భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. స్థానికుల నెలవారీ పాస్‌పైనా రూ.10 పెంచడంతో.. నెలవారీ పాస్ రేట్ రూ.330 నుంచి 340కి పెరిగింది. వాహనదారులకు ధరలపై ఆందోళన లేకుండా టోల్?ఎ÷-లాజాల వద్ద బోర్డులను ఏర్పాటు చేసినట్టు నిర్వహణ సంస్థ తెలిపింది.ఔటర్ రింగ్ రోడ్డు టోల్ ఛార్జీలు సైతం పెరిగాయి. ఆర్థిక సంవత్సరం
2024 -25 కి సంబంధించి టోల్ చార్జీలను సగటున ఐదు శాతం పెంచుతున్నట్లు ఐఆర్‌బీ ఇన్ఫా సంస్థ ప్రకటించింది. హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నటువంటి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్ ను ఐఆర్బీ సమస్త గత ఏడాది 30 ఏళ్ల వరకు లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే నిబంధన ప్రకారం ఐదు శాతం వరకు టోల్ చార్జీలను పెంచుకునేటటువంటి వెలుసు బాటు ఉంది. ఇందులో భాగంగానే కొత్త ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వివిధ రకాల వాహనాలను 6 క్యాటగిరీలోగా విభజించి చార్జీలను నిర్ణయించారు. కొత్తచార్జీలపై అవగాహన కోసం టోల్ ఎ÷-లాజా వద్ద బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. కాగా.. ఏటా టోల్ చార్జీలను ఏప్రిల్ ఒకటిన పెంచుతారు. కానీ ఈసారి లోక్‌సభ ఎన్నికల కారణంగా ఛార్జీల పెంపును వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జూన్ 1తో చివరి దశ పోలింగ్ ముగియడంతో టోల్ ధరల పెంపునకు ఈసి అనుమతి ఇచ్చింది. కేటగిరీలుగా టోల్ చార్జీలను విభజించారు. ప్రతి కిలోమీటర్ కి వాహనాన్ని బట్టి ఛార్జీలను పెంచారు. కారు, జీపు లాంటి వెహికల్స్ కు 2.34 రూపాయలు.. కాగా మినీ బస్సుకు 3.77 ఇక బస్సు రెండు ఆక్సిల్ ఉన్న ట్రక్కుకు 6.69, మూడు ఆక్సిల్ ఉన్నటువంటి వాహనాలకు 8.63 రూపాయలు.. ఇక భారీ నిర్మాణ యంత్రాలు ఎర్త్ మూవింగ్ ఎక్విప్మెంట్ నాలుగు ఐదు ఆరు ఆక్సిల్ ఉన్నటువంటి ట్రక్కులకు 12.40, భారీ వాహనాలు 7 అంతకంటే ఎక్కువ యాక్సిస్ ఉన్న వాహనాలకు 15.09 టోల్ ఛార్జీలను విధించారు. ఇక రాష్ట్రంలో ఎక్కువగా రాకపోకలు సాగే హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు దగ్గర టోల్ ప్లాజాలు ఉన్నాయి. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా.. ఇరువైపులా కలిపి రూ.10, బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు, భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. ఇక స్థానికుల నెలవారీ పాస్ రూ.330 నుంచి 340కి పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై దాదాపు 855 వరకు టోల్ ప్లాజాలు ఉన్నాయి. రహదారుల మరమ్మతులు, నిర్వహణ కోసం ఏటా టోల్ ఛార్జీలను పెంచుతూ వస్తుంది.

# నల్లగొండ వాటర్ ట్యాంక్‌లో మృతదేహం

నల్లగొండ,జూన్3(అక్షరం న్యూస్): నల్లగొండ మున్సిపాలిటీలోని 11 వార్డు పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకులో అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభించడం స్థానికంగా కలకలం రేపింది. వాటర్ ట్యాంకులో వాటర్ చెక్ చేయగా అందులో డెడ్ బాడీ ప్రత్యక్షమైంది. వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది మృతదేహాన్ని వెలికి తీశారు. హనుమాన్ నగర్‌కు చెందిన ఆవుల వంశీగా గుర్తించారు. అతడు పది రోజుల క్రితం నుంచి కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదైయింది. అయితే అతడు ఆత్మహత్య చేసుకున్నా డా? లేక ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడా అనే విషయం తెలియాల్సి ఉంది. కాగా, ఇదే నీళ్లను గత పది రోజులుగా మున్సిపాలిటీ ప్రజలు తాగుతున్నారు. కలుషిత నీటిని 10 రోజుల నుంచి వాడామని తెలియడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, కొద్ది రోజుల క్రితం నాగార్జునసాగర్‌లో ఎండల తాకిడితో.. దాహం తీర్చుకోవడానికి ఒకదాని వెంట ఒకటి మినీ ట్యాంకులోకి దిగిన కోతులు అందులోనే ప్రాణాలొదిలిన వైనం బయటపడిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే నల్గొండ మున్సిపాలిటీలోని పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకర్‌లో మృతదేహం లభించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ట్విట్టర్ (ఎక్స్) వేదికగా నిప్పులు చెరిగారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పాలన అని విమర్శించారు.
కోతల్లేని కరెంట్ ఇవ్వలేరు.. కోతకొచ్చిన పంటకు సాగునీళ్లు ఇవ్వలేరు.. కోతులు పడి చనిపోయినా వాటర్ ట్యాంకులను పట్టించుకోరని కేటీఆర్ అన్నారు. చివరికి.. నల్గొండలోని నీటిట్యాంకులో పదిరోజులుగా శవం ఉన్నా నిద్రలేవరని మండిపడ్డారు. సాగర్ ఘటన స్మృతిపథం నుంచి చెరిగిపోకముందే.. కాంగ్రెస్ సర్కారులో మళ్లీ అదే నిర్లక్ష్యం.. అదే నిర్లిప్తత.. కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత మంచినీళ్లు
కూడా ఇవ్వలేని సర్కారిది ప్రజారోగ్యాన్ని పూర్తిగా గాలికొదిలేసిన గలీజు పాలన ఇది అని ఎద్దేవా చేశారు.
మిషన్ భగీరథ పథకంతో.. దశాబ్దాల తాగునీటి తండ్లాటను తీరిస్తే.. కనీసం నీటిట్యాంకుల నిర్వహణ కూడా చేతకాని అసమర్థ ప్రభుత్వమిది అని విమర్శించారు. జలమే జగతికి మూలం అని గుర్తుంచుకోండి అని తెలిపారు. ఈ సర్కారు తీరు మారకపోతే? జనమే కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని స్పష్టం చేశారు.

# కవిత జ్యుడిషియల్ కస్టడీ 7వరకు పొడిగింపు

రిమాండ్ పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధ్యాహ్నం అధికారులు కవితను కోర్టులో ప్రవేశపెట్టారు. కాగా కోర్టులోకి వస్తున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత 'జై తెలంగాణా, జై భారత్' అంటూ నినాదాలు చేశారు. కవిత కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జూలై 3 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే.. అయితే కవితతో పాటు మరో నలుగురిపై ఈడీ దాఖలు చేసిన ఏడో చార్జ్ షీట్ ను పరిగణలోకి తీసుకున్న కోర్టు ఆమె కస్టడీని జులై 3 వరకు పొడిగించింది. అయితే చార్జ్ షీట్ లో ఈడీ సంచలన విషయాలు బయటపెట్టింది. లిక్కర్ స్కాంలో రూ. 1100 కోట్ల నేరం జరిగిందని చార్జ్ షీట్ లో పేర్కొంది ఈడీ. ఇందులో 192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చారని పేర్కొంది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని.. 292 కోట్ల నేరంలో ఆమె పాత్ర ఉందని చార్జ్ షీట్ లో ఈడీ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పనకు ముందు వెనక పలుసార్లు విజయ్ నాయర్ తో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారని ఈడీ తెలిపింది. సౌత్ గ్రూపు నుంచి వచ్చిన 100 కోట్ల రూపాయల ముడుపులను గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఖర్చు చేసింది. ఇండో స్పిరిట్స్ కంపెనీలో సౌత్ గ్రూప్ 65శాతం వాటా. కవిత పాత్రపై ఇప్పటికే అరెస్టు అయిన నిందితుల వాంగ్మూలాలను తీసుకున్నాం. ఢిల్లీ లిక్కర్ వ్యాపారానికి సంబంధించి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మనీశ్ సిసోడియాలతో కవిత పలు సార్లు మాట్లాడింది. లిక్కర్ వ్యాపారంలో విజయ్ నాయర్ సౌత్ గ్రూప్‌కు కోఆర్డినేటర్ గా వ్యవహరించాడు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత ఆధారాలను ధ్వంసం చేసింది. విచారణ సందర్భంగా కవిత తప్పుడు సమాచారం ఇచ్చారు. 9 ఫోన్ లను ఈడీకి కవిత ఇచ్చారు. ఈ క్రమంలో పొలిటికల్ షో చేశారని చార్జ్ షీట్ లో తెలిపింది ఈడీ. పీఎంఎల్ఏ సెక్షన్ 44, 45 కింద సప్లమెంటరీ ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది ఈడీ. పీఎంఎల్ఏ సెక్షన్ 17 ప్రకారం తెలంగాణ, ఢిల్లీ, ఏపీ, మహారాష్ట్ర, పంజాబ్,హర్యానా, తమిళనాడు , ఇతర ప్రాంతాల్లో 24 స్థానాల్లో సోదాలు నిర్వహించాం. ఇప్పటి వరకు లిక్కర్ స్కాంలో 18 మందిని అరెస్ట్ చేశాం. మొత్తం 49 మందిని విచారించామని ఈడీ పేర్కొంది. మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్‌లను కూడా అధికారులు కోర్టు ముందు హాజరుపరిచారు. దీంతో పాస్ పోర్టు సరెండర్ చేయాలంటూ నిందితులను కోర్టు ఆదేశించింది. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన చరణ్ ప్రీత్ కేసు విచారణను జులై 3వ తేదీకి రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది.

# కాంగ్రెస్‌ది ప్రతీకార పాలన
## మండిపడ్డ బాల్క సుమన్

**మంచిర్యాల,జూన్3(అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. ప్రతీకార పాలన కొనసాగుతుంది అని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ దాడిలో తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పట్టణ ప్రధాన కార్యదర్శి గడప రాకేష్‌ను బాల్క సుమన్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. పగలతో, కక్షలతో కూడిన పరిపాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు. రాకేష్‌పై హత్యాయత్నానికి ప్రయత్నించిన గుండాలను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో హత్య రాజకీయాలపై కాకుండా జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. కార్యకర్తలను కడుపున పెట్టుకొని కాపాడుకుంటాం. వారి జోలికి వస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అని బాల్క సుమన్ తేల్చిచెప్పారు.



# తెలంగాణలో ప్రవేశించిన రుతుపవనాలు

3 రోజుల పాటు రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల్లో భారీ వర్షాలు రావచ్చని తెలిపారు. అలాగే దేశంలో నైరుతి రుతుప వనాలు చురుగ్గా కదులుతున్నాయి. నాలుగు రోజుల క్రితం మే 30న కేరళలోకి ప్రవేశించిన రుతుపవనాలు ఆదివారం కర్ణాటక మీదుగా ఏపీలోని రాయలసీమలోకి ప్రవేశించాయి. సోమవారం తెలంగాణను తాకాయి. ప్రస్తుతం తెలంగాణలో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ సారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణలో పలుచోట్లతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక మంగళవారం నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్,జిల్లాలతో పాటు...రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురిసింది. సికింద్రాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి

# బెంగళూరు పోలీసుల అదుపులో నటి హేమ

**హైదరాబాద్,జూన్3(అక్షరం న్యూస్):**
బెంగళూరు రేవ్ పార్టీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ నటి హేమను బెంగళూరు పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. సోమవారం నాలుగు గంటల సమయంలో హైదరాబాద్‌కు వచ్చిన బెంగళూరు సీసీబీ పోలీసులు హేమను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. అయితే హేమను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. మంగళవారం నాడు ఆమెను కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత నెల 20న బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో హేమ పాల్గొన్న సంగతి తెలిసిందే. అయితే.. అబ్బే తాను పాల్గొనలేదని, అదంతా ఫేక్ అని నానా రచ్చ చేసింది. ఆ తర్వాత ఫొటోలతో సహా పోలీసులు రిలీజ్ చేయడంతో కంగుతిన్న హేమ.. ఎట్టకేలకు ఒప్పేసుకుంది. ఈ క్రమంలోనే పార్టీకి హాజరైన అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయడం.. ఇందులో హేమతో పాటు మొత్తం 86 మందికి, అందులోనూ తెలుగు వారందరికీ పాజిటివ్ వచ్చింది. అప్పుడిక రంగంలోకి దిగిన పోలీసులు పాజిటివ్ వచ్చిన వారందరికీ నోటీసులు ఇవ్వడం.. విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఆ సమయంలో తనకు వైరల్ ఫీవర్ వచ్చిందని.. విచారణకు హాజరుకాలేనని కొద్దిరోజులు సయం కావాలని హేమ అడిగింది. సమయం ఇచ్చినప్పటికీ విచారణకు రాకపోవడంతో బెంగళూరు నుంచి వచ్చి అదుపులోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా
## 13మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

భోపాల్,జూన్3: మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో ఆదివారం రాత్రి ఘోర ప్రమాదం సంభవించింది. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో 13 మంది మృతి చెందగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో నలుగురు చిన్నారులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న ఇద్దరిని భోపాల్ తరలించినట్లు అధికారులు తెలిపారు. రాజస్థాన్‌లోని మోతీపురాకు చెందిన 30 మంది మధ్యప్రదేశ్‌లోని కులంపూర్‌లో జరిగే పెళ్లికి ట్రాక్టర్‌లో బయలుదేరగా.. రాజ్ గఢ్ జిల్లాలోని పీప్ లోడీ సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడిందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఎంపీ సీఎం మోహన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో రాజ్ గఢ్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రి నారాయణ్ సింగ్ సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని సీఎం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని వెల్లడించారు. అటు, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ కూడా ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. అక్కడి అధికారులు, పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని అన్నారు.


# నేడే కౌంటింగ్

ఉన్నాయి. అక్కడ 24 రౌండ్లలో కౌంటింగ్ జరగనుంది. అతి తక్కువ ఆర్మూర్, అశ్వరావుపేట, భద్రాచలంలో ఉన్నాయి. ఈ కేంద్రాల్లో కేవలం 13 రౌండ్లలోనే కౌంటిగ్ పూర్తికానుంది. ఈసారి తెలంగాణలో దాదాపు మూడు లక్షల వరకు పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయి. చేవెళ్ల, మల్కాజ్‌గురిలో వీటిని లెక్కిస్తారు. ద్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంది ఎన్నికల సంఘం. ప్రతి కేంద్రంలో సీసీకెమెరాలతో నిఘా పెట్టింది. స్టాం÷-రగ్ రూమ్ నుంచి కౌంటింగ్ సెంటర్ వరకు ఈవీఎంలు తరలించేటప్పుడు కూడా సీసీటీవీ మానిటరింగ్ ఉంటుందని. దీంతోపాటు 12 బృందాల కేంద్ర బలగాలతో సెక్యూరిటీ ఏర్పాటు చేసింది.

# భారీగా డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్,జూన్3(అక్షరం న్యూస్):**
తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పెడ్లర్లను సమూలంగా నిర్మించేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతోంది. టాస్క్ ఫోర్స్, పోలీసు సిబ్బంది రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు.వాహనాలను ఆపి మరీ తనిఖీలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కూకట్ పల్లి పరిధిలోని వడ్డేపల్లి ఎన్ క్లేవ్ లో డ్రగ్స్ అక్రమ రవాణాదారులను పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరు నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్ తీసుకొచ్చి సొమ్ముచేసుకుంటున్న షేక్ ఫరూఖ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 4.1 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది

# స్టాక్ మార్కెట్ల కొత్త రికార్డు
## భారీ లాభాలు నమోదు చేసిన సూచీలు



ముంబయి,జూన్3: దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. మళ్లీ మోడీ ప్రభుత్వం ఖాయమన్న ఎగ్జిట్ పోల్ ఫలితాల నేపథ్యంలో మార్కెట్లలో జోష్ కనిపించింది. ఉదయం లాభాలతొౕట మొదలై భారీ లాభాలతో ముగించాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. దీనికి జీడీపీ గణాంకాలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు తోడవ్వడం మరింత బూస్ట్ ఇచ్చింది. దీంతో ఆరంభం నుంచి మార్కెట్లు ముగిసేవరకు అదే దూకుడు కొనసాగింది. సూచీల లాభాల పరుగుకు రికార్డులు బద్ధలయ్యాయి. మునుపెన్నడూ చూడని సరికొత్త గరిష్ఠాలను సూచీలు నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారి 76,400 మార్కును అందుకోగా.. నిఫ్టీ సైతం 23,200 ఎగువన ముగిసింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.12.50 లక్షల కోట్ల మేర పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 76,583.29 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలోనే దాదాపు 2,700 పాయింట్లు లాభంతో ప్రారంభమవడంతో ఈ ఉత్సాహం కాసేపే అనుకున్నారు. కానీ ఎక్కడా తగ్గేదేలా అన్నట్లుగా దూకుడు సాగింది. ఇంట్రాడేలో 76738.89 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2,507 పాయింట్ల లాభంతో 76,468.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 733.20 పాయింట్ల లాభంతో 24,263.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.14గా ఉంది. సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎల్ అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్ భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.71 డాలర్ల వద్ద కొనసాగు తుండగా.. బంగారం ఔన్సు ధర 2,349 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సోమవారం నాటి ట్రేడింగ్‌లో అదానీ గ్రూప్ స్టాక్స్ పరుగులు తీశాయి. ఆ గ్రూప్‌నకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీలూ లాభాల్లో ముగిశాయి. అదానీ పవర్ అత్యధికంగా 16 శాతం మేర లాభపడింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 10.61, అదానీ ఎనర్జీ సొల్యూషనస్ 9.15 శాతం చొప్పున లాభపడ్డాయి. మిగిలిన స్టాక్స్ కూడా 3-8 శాతం మధ్య లాభపడ్డాయి.

# రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలి...

### కౌలు రైతులకు రైతుబంధు అమలు చేయాలి
### రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలి
### కట్టేబోయిన శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 3/అక్షరం న్యూస్...**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి, కొత్త రుణాలు మంజూరు చేయాలనీ, కౌలు రైతులకు రైతుబంధు అమలు చేయాలనీ సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టేబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక గ్రామీణ వికాస్ బ్యాంకు ముందు రైతులకు తక్షణమే రుణమాఫీ చేసి, కొత్త రుణాలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కట్టేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేసి తిరుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. రుణమాఫీ జరిగితే వెంటనే కొత్త రుణాలు పొందవచ్చు అని భావించే రైతులకు బ్యాంకులు పెడుతున్న మెలికలతో అసంతృప్తి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ ఆలస్యం అవుతుండటంతో కొత్త రుణాలు తీసుకునేందుకు రైతులు బ్యాంకులను ఆశ్రయిస్తున్నారని, అయితే పాత రుణాలు చెల్లిస్తే లేదా రెన్యువల్ చేస్తేనే కొత్త రుణాలు మంజూరు చేస్తామని బ్యాంకులు మెలిక పెడుతున్నాయని అన్నారు. తక్షణమే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ తోపాటు రైతు బంధు సాయాన్ని అందించాలని డిమాండ్



చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు రాగం రమేష్, దారావత్ వీరన్న, దార్ల నాగేష్, భాగం లోకేష్, చెవుకాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, జూన్ 2(అక్షరంన్యూస్):**

పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వివేకానంద ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి, సిపిఎం నాయకులు సత్రపల్లి సాంబశివరావు పాల్గొన్నారు. సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. వారిని స్మృతిస్తూ జోహార్లు తెలిపారు. 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించిందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు కొంపల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శి తోకల శంకర్, సహాయ కార్యదర్శి కొంపెల్లి నాగేష్, గౌరవ సలహాదారులు బోడ లక్ష్మణ్,కన్నె రమేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నన్న సేవలు మరువలేనివి...

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారథి.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జూన్ 3.**

కన్నన్న సేవలు మరువలేనివని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారథి కొనియాడారు. అమరజీవి సిపిఐ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రజానేత బి పార్థసారథి రెడ్డి (కన్నన్న) 10 వర్ధంతి సభ జిల్లా కేంద్రంలోని స్థానిక కురివి రోడ్ లో గల పార్థసారథి రెడ్డి కన్నన్న కాలనీలో సిపిఐ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రజా నేత బి పార్థసారథి రెడ్డి కన్నన్న పదవ వర్ధంతి సభ కన్నన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.. అనంతరం ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ మానుకోట ప్రాంతంలో అనేక ఉద్యమాలలో కన్నన్న చెరగని ముద్ర వేశాడన్నారు ఈ ప్రాంతంలో భూ పోరాటంలో వేలాదిమంది నిరుపేదలకు భూములు పంచిన ఘన చరిత్ర కన్నన్నది అన్నారు 1994 శాసనసభ ఎన్నికల్లో అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థి గెలిపించడంలో కన్నన్న పాత్ర గొప్పదని అన్నారు. 1995 గ్రామపంచాయతీ ఎన్నికల్లో అప్పటి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపించడంలో కన్నన్న పాత్ర గొప్పదని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అనేక విద్యార్థి యువజన ఉద్యమాల్లో పాలుపంచుకున్నాడన్నారు. ఈ ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా ఆనాడు పోరాటం నిర్వహించారన్నారు. 2014 మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు గెలవడంలో కీలక పాత్ర వహించాడని కొనియాడారు. %జఖవీ% కాలేజీలో విద్యనభ్యసించి తన ఎంతోమందిని కమ్యూనిస్టు ఉద్యమంలోకి తీసుకువచ్చిన చరిత్ర కన్నన్నది అన్నారు. ఈ ప్రాంతంలో ఎన్ని కేసులు బనాయించిన బెదరకుండా సిపిఐ ఉద్యమాన్ని ముందుకు నడిపిన గొప్ప వ్యక్తి కన్నన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి



అజయ్ సారథి రెడ్డి. బి.సాద్విత్ రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, కట్లోజు పాండురంగా చారి, వెలుగు శ్రవణ్, కేదాసు రమేష్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, మాలోతు రవీందర్, నక్క నాగార్జున్, ముడుసు రాణి, కీసర ప్రవీణ్ రెడ్డి, హర్షవర్ధన్, తోట రమేష్, ధారావత్ నరేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్ ఫలితాలలో సత్తా చాటిన కేకే రెడ్డి పాఠశాల విద్యార్థులు




**నాగర్ కర్నూల్ జిల్లా /తెలకపల్లి/ జూన్ 3 (అక్షర న్యూస్)**

తెలంగాణ పాలిటెక్నిక్ అర్హత పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి తమ సత్తా చాటారని పాఠశాల సలహాదారు డాక్టర్ కే.రఘురాం రెడ్డి తెలిపారు. సోమవారం విడుదల చేసిన పాలిసేట్ ఫలితాలో కే కే రెడ్డి పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు 5 వేల లోపు ర్యాంకు సాధించారని అందులో ఐదు మంది విద్యార్థులు 1000 లోపు ర్యాంకును సాధించి తమ ప్రతిభను చాటుకున్నారని ఆయన విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులు భవిష్యత్తులో కష్టపడి చదివి మంచి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన విద్యార్థులను సూచించారు

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి


### ఎబివిపి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్




**పెద్దపల్లి టౌన్ జూన్ 03 అక్షరం న్యూస్**

అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తూ వివిధ రకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు 1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుక వచ్చిన జీవో నెంబర్ 1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని చెప్తున్న వాటిని ఏ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా డొనేషన్లు స్పెషల్ ఫీజులు బస్సు ఫీజు యూనిఫామ్ ఫీజు బుక్స్ ఫీజ్ అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగానూ వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు అదే విధంగా 2009 లో వచ్చిన జీవో నెంబర్ 91 ప్రకారం కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు టెక్నో ఈ టెక్నో డిజి టాలెంట్ ఒలింపియాడ్ అనే బ్రాండ్ పేరుతో పాఠశాల వద్దని పాఠ్యపుస్తకాలను అమ్మొవద్దని ఉన్న వాటిని కూడా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల పట్టించుకోవడంలేదని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు మొద్దునిద్ర వీడి స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపును రద్దుచేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీపతి సాయి తేజ జోనల్ ఇంచార్జ్ అరవింద్ నాయకులు సందీప్ విఘ్నేష్ విశ్వేశ్ తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామీని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**పెద్దపల్లి టౌన్ జూన్ 03 అక్షరం న్యూస్**

ఈరోజు సోమవారం ఉదయం ధర్మపురి శ్రీ శ్రీ శ్రీ.లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మరియు వారి కుటుంబ సభ్యులు వారితో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వేదపండితుల మధ్య పెద్దపల్లి ఎమ్మెల్యేని ఘనంగా శాలువాలతో సత్కరించి లక్ష్మి నరసింహ స్వామీ వారి ప్రతిమను బహుకరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంటు స్టీల్ పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు



**పెద్దపల్లి టౌన్ జూన్ 3 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా సిమెంట్, స్టీల్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మాసాడి రాజేశ్వర్ రావు , జిల్లా అధ్యక్షుడిగా ఏరువాక ( బండ ) మల్లన్న , ప్రధాన కార్యదర్శిగా జోగినిపెల్లి అంజిత్ రావు , కోశాధికారి అడిచెర్ల దయాకర్ మరియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ చేయూత



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూన్ 3 అక్షరం న్యూస్ :**

మండలంలోని గంగారం గ్రామానికి చెందిన ఈర్ల సమ్మయ్య ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని పంపించగా గంగారం గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు వాటిని బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నేదూరి రమేష్, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రహీం ఖాన్,నాయకులుకాల్వ వేమారెడ్డి, ముసుకు కొండల్ రెడ్డి, శంకర్ ఉన్నారు

# తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర గొప్పది...

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 3/అక్షరం న్యూస్...**

పరాయి పాలన నుండి విముక్తి కొరకు, స్వరాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల పాత్ర చాలా గొప్పది. తెలంగాణ రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరుల నెత్తుటి మరకల సాక్షిగా పోరాడిన ఉద్యమకారులకు అభినంధించిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ శ్రీను. ఉద్యమకారులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఉద్యమకారులకు ప్రజా ప్రభుత్వంలో పెన్షన్, ఇంటి స్థలాలు ఇవ్వాలని ఉద్యమకారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.30మంది ఉద్యమకారులను సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో వజ్రం నాగేశ్వరావు, జి. సక్రు, రూపన్ శంకర్, తోడేటి శ్రీను, ప్రశాంత్, కోళ్ల కుమార్ గౌడ్, జంపాల వెంకన్న, పాషా తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా స్త్రీనిధి రుణాల మంజూరు

### అన్ని మహిళా సంఘాలకు ఎలక్ట్రానిక్ డాక్యుమెంటేషన్ తప్పనిసరి.
### స్త్రీనిధి మేనేజర్ పలుస విక్రమ్ కుమార్.



**నాగర్ కర్నూల్ జూన్ 3 (అక్షర న్యూస్)**

మహిళా సమాఖ్యలు,ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ స్త్రీనిధి ద్వారా మహిళా సంఘాలకు అందచేస్తున్న అత్యవసర మరియు జీవనోపాధి రుణాలు పారదర్శకంగా అందించేందుకు పూర్తి చర్యలు చేపడుతున్నట్లు స్త్రీ నిధి మేనేజర్ పలుస విక్రమ్ కుమార్ తెలిపారు. సోమవారం బిజినేపల్లి మండల పరిధి లోని గంగారం గ్రామంలో గంగారం గ్రామ ఐక్యసంఘం నందు హెచ్.ఆర్ ఏపీయం అమ్మ అనిల్ కుమార్ తో కలిసి సంఘం సభ్యుల ఎలక్ట్రానిక్ డాక్యుమెంటేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మహిళా సంఘ సభ్యులకు బిజినేపల్లి మండల పరిధి లో 5 కోట్ల67లక్షలు ఋణంగా మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఆధార్ ఆధారిత దృవీకరణ ద్వారా ఎలక్ట్రానిక్ డాక్యుమెంటేషన్ పూర్తి చేసి,అర్హులైన సభ్యులకు ఋణం మంజూరు చేయనున్నట్టు తెలిపారు. సభ్యులు స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధులను వృద్ధి చేసుకోవాలని,సమిష్టి బాధ్యతతో క్రమం తప్పని చెల్లింపులు జరుపుతూ వడ్డీలేని రుణాలకు అర్హత కలిగి ఉండాలని సూచించారు.అన్ని గ్రామ సంఘాల పరిధి లో ఈ డాక్యుమెంటేషన్ ప్రక్రియ వేగవంతం చేసి సభ్యులకు సకాలంలో రుణాలు మంజూరి జరిగేలా క్షేత్ర స్థాయి సిబ్బందితో కలిసి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమం లో సీసీ ప్రశాంత్,వివోఏ ప్రమీలమ్మ,మహిళ లీడర్ లు,మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వివాదాల సుడిగుండంలో “హమ్ దో హమారే బారా” చిత్రం

**“ది కేరళ స్టోరీ” వంటి ముస్లిం వ్యతిరేక కథనాల జాబితాలో హమారే బారా చిత్రం**
**భారతీయ ముస్లింల వారి ఇస్లామిక్ పద్ధతులను వక్రీకరించినందుకు ఆగ్రహించిన ముస్లింలు**





**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.03/ అక్షరం న్యూస్:**

“ది కేరళ స్టోరీ” వంటి ముస్లిం వ్యతిరేక కథనాల కోసం విమర్శించబడిన ఇటీవలి చిత్రాల అడుగుజాడలను అనుసరించి, రాబోయే హిందీ చిత్రం “హమ్ దో హమారే బారా” విడుదలకు ముందే గణనీయమైన వివాదాల సుడిగుండంలో చిక్కుకుంది. ది కాశ్మీర్ ఫైల్స్, “72 హురే” లాంటి జాబితాలో చేరిన హమ్ దో హమారే బరా చిత్రం భారతీయ ముస్లింలు మరియు వారి ఇస్లామిక్ పద్ధతులను వక్రికరించినందుకు ఆగ్రహించిన ముస్లిం లు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నారు. ఇక ఈ చిత్రం జూన్ 7న విడుదల కానుంది.

“హమారే బరాహ్” చిత్రం ముస్లింలపై వివక్షను మరింత పెంచుతుందని ముస్లిం మత పెద్దలు వాదిస్తున్నారు

ప్రముఖ ముస్లిం సంఘాలు మరియు మత పెద్దలు ముస్లిం వ్యతిరేక పక్షపాతంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇతర చిత్రాలతో సమాంతరంగా “హమారే బరాహ్” చిత్రాన్ని నిషేధించాలని ముస్లిం సంఘాలు పిలుపునిచ్చాయి. “హమారే బరాహ్” ముస్లింలపై వివక్షను మరింత పెంచుతుందని వారు వాదించారు. ముస్లిం నాయకులు, పండితులు ఏకమై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ప్రెసిడెంట్ మౌలానా ఖలీద్ సైఫుల్లా రహ్మానీ, ఈ చిత్రం ద్వేషాన్ని వ్యాపింపజేస్తోందని మరియు వివాహం మరియు కుటుంభంపై ఇస్లామిక్ బోధనలను తప్పుగా చిత్రీకరిస్తోందని విమర్శించారు. కనికరం మరియు అవగాహన యొక్క నిజమైన ఇస్లామిక్ సూత్రాలను ప్రచారం చేయడం ద్వారా సినిమా యొక్క ప్రతికూల సందేశాలను ఎదుర్కోవాలని ఆయన ముస్లింలకు పిలుపునిచ్చారు.అలాగే జమియతుల్ ఉలమా ఏ హింద్, రజా అకాడమీ మరియు వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియాతో సహా వివిధ సంస్థలు, మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టేలా మరియు ముస్లిం సమాజ పరువు తీయగలవని పేర్కొంటూ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీ.ఎఫ్.సి)ని నిషేధించాలని డిమాండ్ చేశాయి. మతపరమైన మనోభావాలను దెబ్బతీసినందుకు చిత్రనిర్మాతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ అక్తరుల్ వాసే మరియు ముఫ్తీ ముకర్రం అహ్మద్ వంటి మేధావులు కూడా గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రముఖ నటుడు అన్నూ కపూర్‌ను కలిగి ఉన్న ఈ చిత్రం ట్రైలర్‌లో ముస్లింల గురించి హానికరమైన మూస పద్ధతులను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేకించి వివాదాస్పద సన్నివేశంలో కపూర్ పాత్ర, 12 మంది పిల్లలతో భక్తుడైన ముస్లిం, భారతదేశ జనాభా పెరుగుదలకు పెద్ద ముస్లిం కుటుంబాలు కారణమని సూచిస్తున్నాయని, మరొక దృశ్యంలో బురఖా ధరించిన స్త్రీ అలాగే కేవలం స్త్రీలు మాత్రమే ఎందుకు నరకానికి వెళతారని ప్రశ్నించడాన్ని చూపిస్తుందని, ఇది ఇస్లామిక్ బోధనలను తప్పుగా సూచిస్తుందని విమర్శకులు వాదించారు.

వివాదాస్పదమైనప్పటికీ, నిర్మాతలు రవి ఎస్. గుప్తా మరియు బీరేందర్ భగత్ ఈ చిత్రం గురించి గర్వం వ్యక్తం చేస్తున్నారు....

వివాదాస్పదమైనప్పటికీ, నిర్మాతలు రవి ఎస్. గుప్తా మరియు బీరేందర్ భగత్ ఈ చిత్రం గురించి గర్వం వ్యక్తం చేస్తున్నారు. ఇది కథ యొక్క సారాంశాన్ని ప్రతిబింబిస్తుందని మరియు ప్రేక్షకులను ప్రతిధ్వనిస్తుందని పేర్కొన్నారు. సినిమా విడుదల ఆసన్నమైనందున, దాని కంటెంట్‌పై చర్చ మతపరమైన ప్రాతినిధ్యం మరియు ప్రజల అవగాహనను రూపొందించడంలో సినిమా శక్తి యొక్క విస్తృత సమస్యలను హైలైట్ చేస్తూనే ఉంది.

కమల్ చంద్ర దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఉత్తరప్రదేశ్ నేపథ్యంలో తీసిన చిత్రంలో అన్నూ కపూర్ మరియు పార్థ్ సమతాన్ నటించారు. ఇది జనాభా నియంత్రణ మరియు మతపరమైన ఆచారాల ఇతివృత్తాలతో వ్యవహరిస్తుందని, అయితే ముస్లిం కుటుంబాలను అధిక పునరుత్పత్తి మరియు మహిళల పట్ల అణచివేతగా చిత్రీకరించినందుకు ఖండించబడిందని. ముస్లిం సంఘాలు వాదిస్తున్నాయి. ఈ చిత్రం, దాని ముందు ఇతర చిత్రాల మాదిరిగానే, ఇస్లామోఫోబిక్ మూస పద్ధతులను ప్రచారం చేస్తుందని మరియు ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా మరింత పక్షపాతం కలిగిస్తుందని ఆరోపించారు. సినిమా కంటెంట్‌పై చిత్ర బృందానికి హత్య బెదిరింపులు మరియు హింస హెచ్చరికలు వచ్చాయని ప్రముఖ నటుడు అన్నూ కపూర్ పేర్కొన్నారు. మే 30న విడుదలైన ఈ ట్రైలర్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి తీసివేయబడింది

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం..

**నేలకొండపల్లి పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**









**ఖమ్మం/తల్లాడ జూన్ 3 (అక్షరంన్యూస్)**

నేలకొండపల్లి : అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు. నేలకొండపల్లి మండలంలో సోమవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తకొత్తూరు , మంగాపురం తండా, రాయగూడెం, అప్పలనరసింహాపురం, కొంగర, కట్టుకాచారం, బుద్దారం, చెరువుమదారం, రాజారాంపేట, అజయ్ తండా, భైరవునిపల్లి, తిరుమలపురం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి, పాత కొత్తూరు, చెన్నారం గ్రామాల్లో పర్యటించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల వేళ ఇచ్చిన మాట ప్రకారం న్యాయమైన కోరికలు అన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఏడాదిలోపు పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. రూ.22.5 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, ప్రజలు ఇచ్చిన అవకాశంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదవారికి ఒక్క ఇళు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ఓడిపోయిన విషయాన్ని మరిచి బీఆర్ఎస్ నేతలు ఇంకా అహంకార ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. కల్లబొల్లి మాటలతో ఇంకా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు పేదలను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఓట్లు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నూతన హంగులతో విద్యార్థులకు స్వాగతం పలుకుతాం

**-అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలల్లో చేపడుతున్న పనులపై జిల్లా కలెక్టర్ తనిఖీ**
**-ట్రైబల్ వెల్ఫేర్ ఏఈఈ పై కలెక్టర్ సీరియస్ షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశం**
**-జిల్లా వ్యాప్తంగా 642 పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల**





**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.03/ అక్షరం న్యూస్**

పాల్వంచ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలలో చేపడుతున్న పనులను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. మొదటగా పాల్వంచ మండలంలోని కేశవాపురం ఎంపీపీఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మంజూరైన పనులను తనిఖీ చేశారు. పాఠశాలల్లో చేసిన మరమ్మతుల పరిశీలించి తాగునీటి కోసం నాణ్యమైన కుళాయిలను ఏర్పాటు చేయాలని, రెండు రోజుల్లో పనులు పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టి డబ్ల్యూ పిఎస్ తోగ్గుడెం తండా పాఠశాలను తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, అక్కడ చేపట్టిన పనులను మంజూరైన నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిశీలనలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ ఏఈఈ హాజరు అవ్వకపోవడంతో ఆగ్రహించిన కలెక్టర్ షోకాజ్ నోటీస్ జారీ చేయమని అధికారులను ఆదేశించారు . విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల లో జరుగుతున్న మరమ్మత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు పరిశీలించి ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. త్రాగునీటి వసతులను పరిశీలించి, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని హమాలీ కాలనీ ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటానికి గమనించి అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో మంజూరైన నిధులు చేపట్టిన పనులు పరిశీలించారు. తరగతి గదిలో రెండు ఫ్యాన్లు రెండు లైట్లు ఉండటానికి గమనించి, ప్రతి గదిలో నాలుగు ఫ్యాన్లు నాలుగు లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను పరిశీలించి, బాల బాలికలకు ఏర్పాటుచేసిన మరుగుదొడ్లకు వెళ్లడానికి ఒకటే దారి ఉండటం గమనించి,రెండు రోజుల్లో మరుగుదొడ్లకు బాల, బాలికలు వెళ్లడానికి వీలుగా మధ్యలో ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థిని, విద్యార్థులకు తాగునీటి కి ఏర్పాటుచేసిన కొళాయిని పరిశీలించి, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. పాఠశాల ఆవరణకు ప్రహరీ గోడ నిర్మించాలని ఆదేశించారు.

**జూన్ 12 వరకు పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి**

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని హమాలీ కాలనీ ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలకు తాగునీరు, విద్యుదీకరణ, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు నాలుగు లక్షల నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 642 పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టామని, ఇప్పటివరకు 170 పాఠశాలల్లో అన్ని మరమ్మత్తులు పూర్తి చేసామని అవునన్నా పది రోజుల్లో పెయింటింగ్ పనులు పూర్తి అవుతాయని తెలిపారు. మిగిలిన పాఠశాలలో అన్నిటిని ప్రభుత్వ ఆదర్శాల మేరకు జూన్ 12 పూర్తి చేసి విద్యా సంవత్సరం ఆరంభం నాటికి నూతన హంగులతో విద్యార్థులకు స్వాగతం పలుకుతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యా చందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పాల్వంచ తాసిల్దార్ వివేక్ , పాల్వంచ ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**మెదక్, బ్యూరో, హత్నూర, జూన్, 03( అక్షరం న్యూస్):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సోమవారం హత్నూర మండల కేంద్రంలోని హత్నూర గ్రామంలో మాజీ సర్పంచ్ జయశ్రీ శివ శంకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు హత్నూర గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గా మ ప్రజలు కలిసి కేక్ కట్ చేశారు ఒకరికొకరు కేకు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు

హత్నూర మాజీ సర్పంచ్ జయశ్రీ శివశంకర్ రావు ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉచిత రక్త పరీక్షతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్యాంపుకు 275 మంది రోగులు చూపించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జయశ్రీ శివ శంకర్ రావు మాట్లాడుతూ హరీష్ రావు సుఖ సంతోషాలతో ఉండి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలనిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టార్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ సందీప్ డాక్టర్ ఎస్తేరు డాక్టర్ శ్రీకాంత్ కిషోర్ వంశీ తోపాటు మాజీ సర్పంచ్ మహంకాళి నాగేష్ మాజీ జెడ్పిటిసి మైసగళ్ళ ఆశయ్య, గొల్ల యాదయ్య, ఆకుల మానయ్య నీరుడి యాదగిరిసరాప్ మధు,కుమ్మరి కుంట సుధాకర్, మన్నే యాదగిరి,ఎండి కాజా, జహీర్ మహమ్మద్ సాబీర్ నందిగామ వినోద్ కుమార్, మన్నె దశరథ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరత లేదు

**- ఎవరైనా నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తప్పవు**
**- విత్తన కొరత సృష్టించడానికి ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.03/ అక్షరం న్యూస్‌బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 564 విక్రయ కేంద్రాల ద్వారా రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల కోరారు. సోమవారం పాల్వంచ పట్టణంలోని కిన్నరసాని రోడ్ లో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ట్రేడర్స్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అ దుకాణంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తనాలు, అలాగే ఫర్టిలైజర్ నిల్వల రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరతలేదని, అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సుమారు 4,47411 ప్యాకెట్ల పత్తి విత్తనం జిల్లాలో అందుబాటులో ఉందని, జిల్లా వ్యాప్తంగా 564 ఆథరైజ్డ్ విక్రయ కేంద్రాలు ఉన్నాయని, వీటి ద్వారా ప్యాకేజీ విత్తనాలను కొనాలని, రైతులు ప్యాక్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని, లూజ్ విత్తనాలు, సీల్ తీసిన విత్తనాలు కొనవద్దని , ఇలాంటి వాటివల్ల దిగుబడి తక్కువగా రావడం, విత్తనం మొలకెత్తక పోవడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెప్పారు. అలాగే విత్తనాలు కొనే ముందు రైతులు హోలోగ్రామ్ చూసి కొనాలని తెలిపారు. అన్ని రైతు వేదికల ద్వారా రైతులందరికీ వారి వారి వ్యవసాయ భూములకు అనుకూలంగా ఉండే పంటలు వేసుకోవడం, ఎలాంటి విత్తనాలు కొనాలో గత 15 రోజుల నుండి వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారని, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకు రైతులు పంటలను సాగు చేస్తే బాగుంటుందని అన్నారు. నకిలి విత్తనాలు అరికట్టడంలో భాగంగా జిల్లాలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సంయుక్త బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ స్పెషల్ టీములు ఎక్కడైనా విత్తనాలను పక్కదారి పట్టించడం, లేదా కొరత సృష్టించడానికి ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాయని, ఎక్కడైనా విత్తనాలకు కోరత ఉన్నట్టు తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి తగు విత్తనాలను ఏర్పాటు చేయిస్తామని అని పేర్కొన్నారు. వరి, పత్తి, పచ్చి రొట్టె ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా పచ్చి ఎరువుకు సంబంధించి అనుకున్న దానికన్నా 25 శాతం అధికంగా ఉన్నాయని, అందువల్ల రైతుల ఎవరు ఆందోళన చెందవద్దని, అపోహలు పెట్టుకోవద్దని ఆమె పునరుద్ఘాటించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన , వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పాల్వంచ తహసిల్దార్ వివేక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# ప్రమాదం జరిగితేనే డివైడర్ మూల కి ప్లాస్టిక్ కలర్ పేపర్ లు బిగించిన మున్సిపాలిటీ

- ఆదివారం రాత్రి పోలీస్ స్టేషన్ మూల మీద
- వ్యక్తిని తపోయించపోయి డివైడర్ ని లారీ డీకొనడం తో
- సోమవారం ఉదయం హుటాహుటిన కలర్ ప్లాస్టిక్ పేపర్ లని
- డివైడర్ లకి భిగించిన మున్సిపల్ అధికారులు



చొప్పదండి /కరీంనగర్, జూన్ 03 అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో ప్రమాదం జరిగితే గానీ మున్సిపల్ అధికారులకు చలనం వచ్చేట్టు లేదు. ఆదివారం రాత్రి ప్రధాన రహదారి పై పోలీస్ స్టేషన్ మూల మీద కరీంనగర్ వైపు వెళ్తున్న లారీకి సడన్ గా ఒక వ్యక్తి రోడ్డు మీదికి రావటం తో ఆ వ్యక్తిని తప్పించబోయి లారీ డివైడర్ ని దీకొట్టింది. అయితే గత కొన్ని నెలలుగా సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు అర్ధాంతరంగా కాంట్రాక్టర్ ఆపి వేయటంతో అప్పటి వరకు జరిగిన పనులు అన్నీ పూర్తిగా కాకపోవటం,డివైడర్ కి రెండు వైపులా రోడ్డు ని వెడల్పు చేయకపోవటం వలన తరచూ చొప్పదండి పట్టణం లో ప్రమాదం లు జరుగుతున్నాయి.బుధవారం రాత్రి రాయ్ పూర్ నుంచి కరీంనగర్ వైపు వెళ్లే లారీ స్థానిక వరలక్ష్మి ఫంక్షన్ హాల్ సమీపంలో లారీ డివైడర్ కి డీకొనటం తో లారీ రెండు బాగాలుగా విడిపోయింది.దీనితో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పై చొప్పదండి పట్టణంలో సర్వత్రా చర్చ నీయాంసం అయింది కాబట్టి ఆదివారం జరిగిన ప్రమాదము తో మున్సిపల్ అధికారులు సోమవారం ఉదయం ప్లాస్టిక్ కలర్ పేపర్ లని మున్సిపల్ అధికారులు బిగించారు.ఇకనైనా డివైడర్ లు ప్రారంభం అయ్యే ప్రదేశం లో కొంచెం ముందు ప్రదేశం నుంచే రేడియం స్టిక్కర్ లు, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని, అలాగే డివైడర్ మూల ల వద్ద కూడా రేడియం స్టిక్కర్ లని బిగించాలని చొప్పదండి పట్టణ ప్రజలు, ప్రయా%అశీ%కులు కోరుతున్నారు.

## వ్యక్తిని తప్పించపోయి డివైడర్ ని ఢీకొన్న లారీ

- కాగజ్ నగర్ నుండి గుంటూరు కు పేపర్ లోడ్ తో వెళ్తున్న లారీ
- చొప్పదండి లోని ప్రధాన రహదారి పై పోలీస్ స్టేషన్ మూల మీద
- సడన్‌గా రోడ్డు మీదికి వచ్చిన వ్యక్తిని తప్పించబోయి డివైడర్ ని ఢీకొన్న లారీ



చొప్పదండి/ కరీంనగర్, జూన్ 03 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో ఆదివారం రోజున రాత్రి చొప్పదండి ప్రధాన రహదారి మీద పోలీస్ స్టేషన్ మూల మీద డివైడర్ మీద కూర్చున్న ఒక వ్యక్తి సడన్ గా రోడ్డు మీదికి రావటం తో పోలీస్ స్టేషన్ మూల వద్ద కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ కి సడన్ గా వ్యక్తి రావటం తో ఆ వ్యక్తిని ప్రమాదం నుంచి తప్పించాలనే ఉద్దేశం తో లారీ డ్రైవర్ లారీ ని కుడి వైపు తిప్పటం తో అక్కడే వున్న డివైడర్ మూల కి గుద్దుకున్నది. ఈయొక్క ప్రమాదం లో ఎవరికీ గాయాలు కానప్పటికీ డివైడర్ కి లారీ గుద్దటం తో లారీ ముందట భాగం పాక్షికంగా దెబ్బతిన్నది, అలాగే లారీ యొక్క స్టీరింగ్ కూడా విరిగిపోయింది. అదే విధంగా ఈ ప్రమాదం లో లారీ వెనుక భాగం లో వున్న పెద్ద పెద్ద పేపర్ రీములు ముందటికి రావటం తో లారీ క్యాబిన్ వెనుక భాగం పాక్షికం గా దెబ్బతిన్నది.ఈ ప్రమాదం గూర్చి లారీ డ్రైవర్ మాట్లాడుతూ లారీ మరమ్మతులకు మొత్తం యాభై వేలు ఖర్చు అవుతాయని, దేవుని దయ వల్ల ఎవరికి ప్రాణ నష్టం గానీ, గాయాలు కాకపోవటం అదృష్టం గా భావిస్తున్నామని అన్నాడు.

## మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు




మెదక్, బ్యూరో, హత్నూర, జూన్, 03( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సోమవారం హత్నూర మండల కేంద్రంలోని హత్నూర గ్రామంలో మాజీ సర్పంచ్ జయశ్రీ శివ శంకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు హత్నూర గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గా మ ప్రజలు కలిసి కేక్ కట్ చేశారు ఒకరికొకరు కేకు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు హత్నూర మాజీ సర్పంచ్ జయశ్రీ శివశంకర్ రావు ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉచిత రక్త పరీక్షతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్యాంపుకు 275 మంది రోగులు చూపించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జయశ్రీ శివ శంకర్ రావు మాట్లాడుతూ హరీష్ రావు సుఖ సంతోషాలతో ఉండి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలనిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టార్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ సందీప్ డాక్టర్ ఎస్తేరు డాక్టర్ శ్రీకాంత్ కిషోర్ వంశీ తోపాటు మాజీ సర్పంచ్ మహంకాళి నాగేష్ మాజీ జెడ్పిటిసి మైసగళ్ళ ఆశయ్య, గొల్ల యాదయ్య, ఆకుల మానయ్య నీరుడి యాదగిరిసరాప్ మధు,కుమ్మరి కుంట సుధాకర్, మన్నే యాదగిరి,ఎండి కాజా, జహీర్ మహమ్మద్ సాబీర్ నందిగామ వినోద్ కుమార్, మన్నె దశరథ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 3: ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కం చనపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కూలీలు పని చేస్తున్న ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్ సోమవారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు భూమిలేని వ్యవసాయ కార్మికులతో పాటు కౌలు రైతులకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇసా మని ప్రకటించిన కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను ప్రకటించాలని అన్నారు. ప్రభుత్వస్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు పంపిణీ చేసి ఇళ్లు నిర్మించుకోవడానికి డబ్బులు ఇవ్వాలని, ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎండి.యాకుబ్, మల్లయ్య,హరీష్, లలిత, బాలమ్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు

## గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

- జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణ
- నిషేధిత గంజాయి రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి ఎస్పీ: రోహిత్ రాజు





భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.03/ అక్షరం న్యూస్‌బీ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. సరిహద్దులో ఉన్న ఇతర జిల్లాల రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయం పాటిస్తూ సమాచారాన్ని సేకరించి గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన (టీఎస్.ఎన్.ఏబీ) తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారి సూచనలతో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్ , ఒరిస్సా రాష్ట్రాల నుండి నిషేధిత గంజాయిని తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు గంజాయి అక్రమంగా రవాణా చేసేందుకు అక్రమార్కులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

## గొట్టెల్ల గ్రామం వద్ద వాహన తనిఖీలు చేపట్టిన ఏడూళ్ల బయ్యారం ఎస్సై...



భద్రాద్రికొత్తగూడెం,పినపాక, జూన్ 03(అక్షరంన్యూస్ ):ఏడూళ్ల బయ్యారం ఎస్సై టి.వెంకటప్పయ్య తన సిబ్బందితో సోమవారం సాయంత్రం గొట్టెల్ల గ్రామం వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల యొక్క లైసెన్స్, వాహన ధ్రువపత్రాలను పరిశీలించారు.సరైన ధ్రువపత్రాలు లేని వాహన దారులకు ఫైన్ విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు.అతిక్రమించిన వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల, ఆర్టిజన్స్ కార్మికుల సమస్యను పరిష్కరించాలి



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.03/ అక్షరం న్యూస్‌బీవిద్యుత్ ఉద్యోగుల, ఆర్టిజన్స్ యొక్క సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ యాజమాన్యాలు తో టిఆర్.వీకే. ఎస్ సంఘానికి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలనీ కోరుతు డిమాండ్ లెటర్ ను టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర నాయకులు హైదరాబాద్ లోని సెక్రెటరియేట్ నందు తెలంగాణ ట్రాన్స్కో మరియు జెన్కో సిఎండి రిజ్వి మరియు తెలంగాణ జెన్కో డైరెక్టర్ హెచ్.ఆర్. అజయ్ ను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కెవి జాన్సన్ , కోడూరి ప్రకాష్, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శ్రీనివాస్, ఎస్పీ.డిసి.ఎల్ కంపెనీ కార్యదర్శి సి.కరంట్ రావు ,ఎన్.పి.డిసి.ఎల్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్బర్, నవీన్ వర్మ తదితరులు పాల్గొన్నారు .

## రామగుండం. రైల్వే కాంటాక్ట్ కార్మికులందరికి చట్టబద్ధమైన బొనస్ అమలు చేయాలి... సిఐటియు




జ్యోతి నగర్ జూన్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సౌత్ సెంట్రల్ రైల్వే రామగుండం రైల్వే డిపోలో వివిధ విభాగాల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై జూన్ నెల 1 న సంబధిత కాంట్రాక్టర్ శ్రీ బాలాజీ ఇంజనీరింగ్ ఎంటర్ప్రైజెస్, మరియు సిఐటియు అనుబంధం తెలంగాణ రైల్వే క్యాజువల్ కాంటాక్ట్ ఆల్ హ మాలి వర్కర్స్ యూనియన్ మధ్యన జరిగిన చర్చల్లో ఈ క్రింది అంశాలపై ఒప్పందం కోరింది. 1) సంవత్సరానికి ఒక జత నాణ్యమైన బూట్లు మరియు ఒక జత యూనిఫాం కుట్టించి ఇవ్వడం 2) పెరిగిన వీడిఎ ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయడం 3) ప్రతినెల వేతనాలు చెల్లించడానికి ముందే వేతన స్లిప్పులు ఇవ్వడం 4) కొత్త టెండర్లైనటువంటి %జ% గ్రేడ్ మరియు అడిషనల్ మేన్ పవర్ కార్మికులకు బోనస్వర్తింపజేయడం, మిగతా ఆర్ఓహెచ్, సైసింగ్, హౌస్ కీపింగ్ కార్మికులకు యాజమాన్యం ఇస్తే ఇవ్వడానికి అంగీకారం కోరింది. కాంట్రాక్టర్ తో జరిగిన ఒప్పందం విషయాలను సోమవారం రామగుండం రైల్వే వర్క్ షాప్ వద్ద కాంట్రాక్ట్ కార్మికులకు వివరించడం జరిగింది. అన్ని విభాగాల కార్మికులకు బోనస్ అమలు చేయాలని, వ్యాగన్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు జీవ ప్రకారంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, ఎండి యాసిన్, ఉప్పులేటి సరళ, కనుగుంట్ల తిరుపతి, ఇంజంపల్లి ప్రదీప్, మురళి, ఇఫ్తా కార్, రాజమౌళి, సాయి, అమృత పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ స్వర్గీయ బాగారెడ్డి 20వ వర్ధంతి

**అయన ఆశయాలు నెరవేరుస్తాం - ఎమ్మెల్యే సంజీవ రెడ్డి**





మెదక్ బ్యూరో, పెద్ద శంకరంపేట, జూన్ 02(అక్షరం న్యూస్):

మాజీ ఎంపీ స్వర్గీయ ఏం. బాగారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని, పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం 20 వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు.. కాంగ్రెస్ నాయకుడు భీష్మ పితామహుడు స్వర్గీయ ఎం. బాగారెడ్డి గారి 20 వర్ధంతి వేడుకకు హాజరై వారు చేసిన సేవలు మరువలేనిది అనీ ఇప్పటి తరానికి గుర్తుకు ఉండేలా అభివృద్ధికి మరు పేరు బాగారెడ్డి గారు అనీ మెదక్ జిల్లా కు షుగర్ ఫ్యాక్ట్రీ. అల్ విన్ కంపెనీ లు తెచ్చి జిల్లా పేరు రాష్ట్ర%శీ% లో నిలిపిన అపర మేధావి ఎం బాగారెడ్డి అనీ తెలిపిన లిడా. పట్లోల సంజీవ రెడ్డి శాసనసభ్యులు. ఎం. జైపాల్ రెడ్డి డిసిసిబి మాజీ చైర్మన్ .పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి తదితరులు వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు . పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ. మనోహర్ పటేల్ మాజీ సర్పంచ్ . బి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు.సర్దార్. , తదితరులు పాల్గొన్నారు...

# ముగిసిన చివరి మండల సర్వసభ్య సమావేశం







## పలువురు ఎంపీటీసీలు, అధికారులు గైర్హాజర్

హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్03(అక్షరం న్యూస్):

భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల చివరి సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ జక్కుల అనిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యకలాపాలను సభ్యులకు వివరించారు. ముందుగా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన కార్యక్రమాల ప్రగతిని డాక్టర్ రెహమాన్, డాక్టర్ రాజశేఖర్ సభ్యులకు వివరించారు. వేసవికాలంలో ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, వడదెబ్బపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. మండలంలో వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని దోమల బెడద లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరారు. ప్రజలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. దోమల బెడద పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కుష్టి వ్యాధికి సంబంధించి 20 వేల మందికి పరీక్షలు నిర్వహించగా, ఒకరికి పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. దీనిపై ఎంపీడీవో వీరేశం స్పందించి నీరు నిలువ ఉండకుండా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా తీసుకొని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించాలని ఎంపీఓ నాగరాజును ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ ప్రగతిని వెటర్నరీ డాక్టర్ మాలతి సభ్యులకు వివరించారు. వర్షాకాలంలో మాగిన గడ్డిని మేకలు, గొర్రెలు తినకుండా చూడాలని రైతులకు సూచించారు. తద్వారా జబ్బ వాపు రోగం వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. దానికి సంబంధించిన టీకాలు సిద్ధంగా ఉన్నాయని పాడి రైతులకు తెలిపారు. ఇప్పటివరకు గేదెలకు 510 కృత్రిమ గర్భధారణ చేసినట్లు వివరించారు. పశువులకు నట్టల నివారణ మందులు స్థానిక పాల కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యుత్ శాఖ కు సంబంధించిన ప్రగతిని ముల్కనూర్ ఏఈ లక్ష్మణ్ నాయక్ సభ్యులకు వివరించారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ, ముల్కనూర్ సబ్ స్టేషన్ ల పరిధిలో 11746 మంది గృహ వినియోగదారులు ఉన్నారని, అందులో 7112 మంది గృహ జ్యోతి కింద లబ్ధి పొందుతున్నారని వివరించారు. ఇప్పటివరకు గృహ జ్యోతి పథకం ద్వారా రూ.23 లక్షల 37 వేల 50 రూపాయల బిల్లులను చెల్లించినట్లు తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లు రాని వినియోగదారులు ఎలక్షన్ కోడ్ అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వారి ఆధార్ ను విద్యుత్ కనెక్షన్ తో అనుసంధానం చేయించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని గాలి దుమారాలతో చెట్లు పడి విద్యుత్ లైన్లు తెగిపడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షం పడే సమయంలో ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రజలు ముట్టుకోకూడదని తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఉండే ఇనుప స్తంభాలను తొలగించి వాటి స్థానంలో మరమ్మతులు చేసి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐకెపి కి సంబంధించిన ప్రగతిని ఏపిఎం దేవానంద్ సభ్యుల వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో మండలంలో 8 పాఠశాలలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కమిటీల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, మైనర్ రిపేర్లను చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ లు కుట్టడం మహిళా సంఘాలకే బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. వంగర, కొత్తకొండ ఐకెపి సెంటర్ల ఇప్పటివరకు 3150 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. అందుకు సంబంధించిన రూ.69,50,465 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన ప్రగతిని ఎంపీ ఓ నాగరాజు సభ్యులకు వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల ద్వారా 97 శాతం పన్ను వసూలు అవుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సానిటేషన్ విషయంలో పంచాయతీ కార్యదర్శులు అశ్రద్ధ వహించకుండా పలు సూచనలు చేస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో ఉండే నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల ప్రగతి నివేదికను ఏపీవో కుమారస్వామి సభ్యులకు వివరించారు. హరితహారం లో భాగంగా మండలంలో 2 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా చేసుకొని ఉపాధి హామీ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నట్లు వివరించారు. కూలీలకు ఎప్పటికప్పుడు డబ్బుల చెల్లింపులు జరుగుతున్నట్లు తెలిపారు. రోడ్ల భవనాల శాఖ ప్రగతిని ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్రవంతి సభ్యులకు వివరించారు. భీమదేవరపల్లి గ్రామం నుండి వంగర వరకు 5 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు అనుమతులు వచ్చాయని తెలిపారు. మల్లారం నుండి అంతక పేట వరకు 25 కోట్లతో రోడ్డు పనులు మంజూరు అయినట్లు వివరించారు. ఎలక్షన్ కోడ్ అనంతరం పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ప్రగతిని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లారెడ్డి సభ్యులకు వివరించారు. వేసవికాలంలో మండలంలోని అన్ని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. వాటర్ ట్యాంకులపై కవర్లు కప్పి, నీరు కలుషితం కాకుండా చూస్తున్నట్లు తెలిపారు. గేట్ వాల్ లీకేజీలు, పైప్ లైన్ లీకేజీలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో వేసవికాలంలో చేపట్టిన ముందస్తు చర్యల పట్ల సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికను పి ఆర్ ఏ ఈ సంతోష్ కుమార్ సభ్యులకు వివరించారు. మండలంలో 9 నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు కాగా, అందులో 4 భవనాలకు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మిగిలినవి తదితర కారణాలతో పనులు ప్రారంభించలేకపోయినట్లు వివరించారు. చివరగా ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ జూన్ 3 నుండి 12 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. బడిబాట కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది పాల్గొనాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా అందరూ కృషి చేయాలని, విద్యార్థులు లేక మూతపడ్డ పాఠశాలలను మళ్లీ రీఓపెన్ చేసే విధంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. భీమదేవరపల్లి మండలంలో చివరి సర్వసభ్య సమావేశం అయినప్పటికిని ఎంపీటీసీ సభ్యులు కొంతమంది గైర్హాజరు కాగా, అటవీ శాఖ,వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, ఇరిగేషన్ శాఖ, మత్స్యశాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు గైర్హాజర్ అయ్యారు.





# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న కళాకారులు....!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 03 (అక్షర న్యూస్):

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమికను పోషించిన వేములవాడ నియోజకవర్గ కళాకారులు జేఏసీ కమిటీ కళాకారులు ఆదివారం రోజున సికింద్రాబాద్ జింఖానా మైదానంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఆహ్వాన మేరకు వెళ్లడం జరిగింది. కళాకారుల జేఏసీ కమిటీ చైర్మన్ కళా తపస్వి యెల్ల పోశెట్టి తెలియజేశారు. ముందుగా గన్ పార్క్ వద్ద అమరవీరులకు కళాకారులు ఘనమైన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వేములావాడ నియోజకవర్గ ఇంచార్జి సీనియర్ పాత్రికేయులు సయ్యద్ లాయక్ పాషా, సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ బొజ్జ కనకయ్య, వేములవాడ సీనియర్ ఉద్యమ నాయకుడు న్యాయవాది నేరెళ్ళ తిరుమల్ గౌడ్, పాల్గొన్నరు .కళాకారులు యెల్ల పోశెట్టి,గాజర్ల కొమురయ్య (బుగ్గయ్య), సోమినేని బాలు, వారాల. దేవయ్య.బుర్రి శంకరయ్య, మానువాడ లక్ష్మీనారాయణ, మారుపాక శంకర్, మిద్దె వినీత్, కనపర్తి హనుమాండ్లు, నాయని సత్యనారాయణ, వెదిరే రవి గౌడ్, మామిళ్ళ సత్తయ్య, గుమ్మడి రాజేశం గౌడ్, కల్లెడ నరసయ్య, జంప బీరయ్య, గాజర్ల మల్లయ్య, జంప రాజేందర్ మారుపాక ప్రశాంత్ వర్మ సురేష్ జంప రాజేందర్, జంప కరుణాకర్, తదితర కళాకారులు పాల్గొన్నారు.



## జెహిరాబాద్, మెదక్ లో బీజేపీ గెలుస్తుంది...!



మెదక్ బ్యూరో, జున్03(అక్షరం న్యూస్):

జెహిరాబాద్, మెదక్ రెండు పార్లమెంట్ స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని సర్వేలు వెల్లడిస్తున్నాయి... తెలంగాణ రాష్ట్రంలో బిజెపి- 10, కాంగ్రెస్-6, బీఆర్ఎస్ - 0, ఎంఐఎం -01 చొప్పున గెలిచే అవకాశం ఉన్నట్లు అన్ని సర్వేలు తెలుపుతున్నాయి. మెదక్, జెహీరాబాద్ లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఓటమి కావడం ఖాయమని పలు రాజకీయ విశ్లేశకులు పేర్కొంటున్నారు.

## వర్షాల రాకతో అశోక నగర్ లో ధాన్యం కొనుగోలు వేగవంతం

**ఎమ్మెల్యే దొంతి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం**



వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/జూన్ 3అక్షరం న్యూస్/

మండలం లోనిఅశోక్ నగర్ గ్రామంలోని మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యం ను తక్షణం మిల్లులకు తరలింపుకోసం హుటాహుటిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాలతో అధికార యంత్రాంగంతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు తగు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం నుంచి సెంటర్ లను పర్యవేక్షిస్తూ అదనపు కాంటాలను ఏర్పర్చడం. ఇతర ప్రాంతాల నుంచి హమాలీలను రప్పించడం ట్రాన్స్ పోర్ట్ లారీలను పెంచడం ప్రత్యక్షంగా పరిశీలిస్తూ తగు చర్యలు తీసుకోవడంతో రైతులు హర్షన్ని వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం రబీ సీజన్ లో రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం ఎర్రటి ఎండల్లో ఎన్నో వ్యయప్రయసాలకు ఓర్చుకొని కొనుగోలు కేంద్రాలకు తరలించారు. రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిస్తే రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటారని భావించిన నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి తక్షణమే జిల్లా పౌరసరఫరాల అధికారులను పురమాయించటంతో సివిల్ సప్లై అధికారిని సంధ్యరాణి,డియం,స్వప్న డి టి లతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు కలిసి కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడ నిల్వ ఉన్న ధాన్యాన్ని తక్షణమే తరలించటానికి ఇతర గ్రామాల నుండి హమాళి కార్మికులను రప్పించి,ఎలక్ట్రానిక్ కాంటాలను ఏర్పాటు చేసి లారీల సహాయంతో ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- ఎన్నికల పరిశీలకులతో కలిసి కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -03: అక్షరం న్యూస్

జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ఆన్ లైన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.లికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ రామగిరి లోని మంథని జేఎన్టీయూ కళాశాలలో జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, 4 అసెంబ్లీ సెగ్మెంట్ ల ఈవిఎం ఓట్ల లెక్కింపు కోసం ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 81 మంది సిబ్బందిని బృందాల వారీగా ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఎజెండా ముందుకు సాగాలి !

హైదరాబాద్,జూన్3 అక్షరం న్యూస్)

దేశంలో ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. కేంద్రంతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. ఎగ్జిట్ పోల్ ఫలితాలు కూడా వెలువడ్డాయి. ఎవరు అధికారంలోకి రాబోతున్నారో అంచనా వేశాయి. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లలో ఫలితాలు ఆదివారమే వెలవడ్డాయి. మొత్తంగా ఐదేళ్ల క్రతువు మంగళవారంతో ముగియనుంది. ఫలితాల అనంతరం కొత్త ప్రభుత్వాలు ఏర్పడడం, రాజీలు, బేరసారాలు యధావిధిగా సాగనున్నాయి. అయితే రాజకీయ పార్టీలకు గానీ అధికారం చేపట్టిన పార్టీలకు గానీ దేశం అభివృద్ధి విషయంలో నిర్ధిష్ట లక్ష్యం లేకుండా పోతోంది. తాయిలాలు, ప్రకటనలు, పంపకాలు, హామీలతో ఐదేళ్ల కాలం గడిపేస్తున్నారు. కేవలం ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పార్టీలు, పాలకులు తమ మనుగడను సాగిస్తున్నారు. ఇది స్వాతంత్ర్యానంతరం వచ్చిన మార్పులు. దేశం ఎదుర్కొంటున్న అనేక అంశాలపై ఎప్పటినుంచో చర్చ జరుగుతూనే ఉంది. దేశంలో రాజకీయంగా విప్లవం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మేధావుల సైతం తమ గళం వినిపిస్తూనే ఉన్నారు. అనేక అంశాల్లో ప్రజలు లేదా మేధావుల చర్చలకు పాలకులు ప్రాధాన్యం ఇవ్వండ లేదు. ప్రశ్నించే వారిని చట్టం ముందు దోషిగా నిలబెడుతున్నారు. రకరకాల కేసులతో వేధిస్తున్నారు. అందుకే మూసపద్దతిలో పాలనకు స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమయ్యింది. ప్రపంచంతో పోటీపడే తత్వం రావాలి. కొత్త ఆవిష్కరణలు రావాలి. యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనలో అవకాశాలు పెరగాలి. ప్రజల్లో కులమత, వర్గవిభేదాలు సమసిపోవాలి. కుటాల కుంపట్లు రాజేసే పద్దతిని పాలకలు వీడాలి. దేశంలో ఉన్న ప్రజలను కేవలం ఉన్నవారు, లేనివారుగా గుర్తించి ప్రణాళికలు సిద్దం చేయాలి. ఇవన్నీ కూడా ఆచరణ సాధ్యమయ్యేవే. కానీ పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం పెట్టిన పథకాలు తప్ప ప్రజలను ఉద్దరించేందుకు ఎలాంటి చర్యలకు పూనుకోవడం లేదు. తెలంగాణలో అమలయిన రైతుబంధు పథకం గురించి గొప్పలు చెప్పిన కెసిఆర్..దీనివల్ల ఎన్ని వేలకోట్లు దుబారా అయ్యాయన్న విషయం గురించి కేసిఆర్ మాట్లాడడం లేదు. పెద్ద రైతులకు,పెత్తందార్లకు కూడా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్మును అప్పనంగా దానం చేసిన తీరు వల్ల రాష్ట్రం అప్పులకుప్పగా మారింది. దశాబ్ది ఉత్సవాల వేళ కేసిఆర్ తన అక్కసును వెళ్లగక్కారే తప్ప దీనికి సమాధానం ఇవ్వలేకపోయారు. అలాగే దళితబంధు ఎంతగా దుర్వినియోగం అయ్యిందో ప్రారంభంలోనే తేలింది. ఉచితంగా పదిలక్షల పందేరంగా కాకుండా దళితులకు ఉపాధి చూపాలి. వారికి విద్యావైద్యరంగాలను చేరువ చేయాలి. ఈ రెండు పథకాల వెనకా ఓట్ల లక్ష్యం ఉంది. దీన్ని కెసిఆర్ కాదనగలరా చెప్పాలి. ఎపిలో కూడా ఇలాంటి పథకాలు మరింత జోరుగా సాగాయి. ఎన్నికల్లో విజయం కోసం అంతుకుమించి అని చంద్రబాబు హామీలు గుప్పించాలరు. ఇవన్నీ ఇప్పుడు సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక రూపాయికి కిలోబియ్యం ఎంతగా దుర్వినియోగం అవుతున్నదో చెప్పాల్సిన పనిలేదు. దీనిపైనా చర్చించాలి. కిలోరూపాయి బియ్యం పథకం కొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యాన్ని హోటళ్లకు అమ్ముకుంటున్నారు. రూపాయి బియ్యం దుబారాపై చర్చించడం లేదు. దుబారా, ఓట్ల పథకాలపై ముందు దేశంలో చర్చ సాగాలి. వాటి మంచిచెడులపై ప్రజల్లో చర్చ పెట్టాలి. అప్పుడే నేతలు చెప్పే ప్రతి అంశానికి విలువ పెరుగుతుంది. ఇకపోతే ఎన్నికలే లక్ష్యంగా పదవి చేపట్టిన నాటినుంచి జగన్ బటన్ నొక్కుడులో బిజీగా ఉన్నారు. ప్రజలను ఆదుకోవడం వేరు..పంచడం వేరు అన్నది జగన్ గుర్తించడంలేదు. అయితే ఇవన్నీ జగన్‌కు తెలియకుండా చేస్తున్నారని మనం అనుకోవడానికి లేదు. ఆయన లక్ష్యం కూడా ఎన్నికలే కనుక పందేరాలు సాగించారు. ఇప్పుడు ప్రజలు వీటిపై చర్చ

చేయాల్సి ఉంది. ఎన్నికల ఫలితాలు వస్తున్న వేళ..ఇలాంటి దుబరాలను చర్చించి, ప్రజల తక్షణ అవసరాలను గుర్తించి పాలకులు తమ విధానాలు మార్చుకోవాలి. విద్య,వైద్య రంగాలను బలోపేతం చేయాలి. ఉపాధి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. సకాలంలో ధాన్యం కొనాలి. రైతులకు ప్రయోజనం కలిగించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ఉన్న వనరులను వినియో గించుకునే క్రమంలో అందుకు అసవరమైనా ప్రణాళికలు సిద్దం చేయాలి. ఉచిత పథకాలను పక్కన పెట్టి మాట్లాడాలి. అందువల్ల కులాలు, మతాల జోలికి పోకుండా కేవలం వ్యక్తుల ఆర్థికస్థితిగుతులు, సామాజిక స్థితిగతులు ఆధారంగా అందరికీ న్యాయం జరిగేలా పథక రచన సాగాలి. నిజంగానే దేశంలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. సార వంతమైన నేలలు ఉన్నాయి. సిరులు పండించే సత్తా ఉంది. అయినప్పటికీ ప్రజలకు వాటిని అందించ లేని దుస్థితిలో భారత దేశ పాలకులు ఉన్నారు. కావాల్సినంత నీరు, కరెంటు ఉన్నప్పటికీ ఇంకా వాటికి నోచుకోని గ్రామాలు, పట్టణాలు నేటికీ దర్శనమిస్తున్నాయి. ఇంకా ప్రజలు నీరు, కరెంటు కోసం నిరీక్షించాల్సి వస్తోంది. దీనిపై ఎవరో ఒకరు నిలదీయాల్సిన అవసరముంది. అది రాజకీయ నాయకుల సమస్యకాదు. ప్రజల సమస్యగానే చూడాలి. ప్రజలు తమ దేశ వనరులను తమకు పంచాలన్న డిమాండ్‌తో ముందుకు సాగాలి. దేశంలో పాలనను వ్యక్తుల చుట్టూ కాకుండా వ్యవస్థీకృతం చేయాలి. చిన్నచిన్న దేశాలు ఎంతో అభివృద్ధి చెందాయి. వాటిని చూసి మనం నేర్చుకోవాలి. జాతి అభివృద్ధి కోసం పోటీపడే పాలనా వ్యవస్థను రూపొందించు కోవాలి. ఎన్నికల ఫలితాలు వచ్చి..ఎవరో ఒకరు పగ్గాలు చేపడతారు. అంతటితో రాజకీయం ఆగిపోవాలి. పక్కాగా అభివృద్ధి ఎజెండాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించాలి. మౌళిక వసతుల కల్పన అన్నది కనిపించకుండా పోయింది. కనీసం రోడ్లను వేయడంలేదు. నీటి ప్రాజెక్టులు ముందుకు సాగడం లేదు. మంచీచెడులను ఆహ్వానించాలి. ప్రజల్లో చర్చల ద్వారా వారి ఆలోచనలను స్వీకరించాలి. అప్పుడే సమగ్రమైన సమాచారం రాగలదు. ఈ తరహా ఆలోచనలు చేయాలి. అప్పుడే దేశంలో గుణాత్మక మార్పులకు అవకాశం రాగలదు. ఫలితాల తరవాత దేశంకోసం పక్కా ప్రణాళికతో సాగడమే తమ ఎజెండగా పాలకుల నిర్ణయాలు ఉంటే మంచిది.

## నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర

- **తేలనున్న ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు**
- **ఇండియా కూటిమి బలం ఎంతో వెల్లడి**
- **దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టు**

న్యూఢిల్లీ,జూన్3అక్షరం న్యూస్) నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర పడనుంది. అలాగే ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు తేలనున్నాయి. ఏ రాష్టరంలో ఎవరు బలంగా అవతరించారో కూడా తేలనుంది. ఇండియా కూటిమి బలం ఎంతో కూడా వెల్లడి కానుంది. అలాగే కాంగ్రెస్ అసలు బలం కూడా వెల్లడి కానుంది. కాంగ్రెస్ నేతలు ప్రియాంక, రాముల్ ప్రచారాలు ఏ మేరకు సీట్లు సంపాదించి పెట్టాయన్నది చూడాలి. దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టుసార్వత్రిక ఎన్నికల ఫలితాల ఉత్కంఠకు నేడు తెరపడనుంది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎలావున్నా...మంగళవారం అసలు ఫలితాలు వెల్లడికానున్నాయి. ఎగ్జిట్ పోల్ అంచనాలు ప్రజానాడిని పూర్తిస్థాయిలో పసిగట్టాయా లేదా అన్నది కూడా తేలనుంది.ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అన్ని సంస్థలు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్‌డిఎ విజయం సాధిస్తుందని తేల్చి చెప్పాయి. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న నినాదంతో 400 సీట్లు దాటి గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం.. ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందని ఓ రెండు సర్వే సంస్థలు అంచనా వేశాయి. 2019లో సొంతంగానే 303 సీట్లు సాధించి, కూటమిగా 352 సీట్ల సంఖ్యను చేరుకోగా.. ఈసారి సగటున కూటమి 350 సీట్లు సాధిస్తుందని ఎగ్జిట్ పోల్ ఫలితాల సారాంశం. 2019తో పోల్చితే మిత్రపక్షాల సంఖ్యను పెంచుకున్నప్ప టికీ వాటిలో కొన్ని ప్రధాన పార్టీలు బలహీనంగా ఉండడం వల్ల అనుకున్న లక్ష్యం చేరుకోవడం కష్టసాధ్యంగా మారిందని అర్థమవుతోంది. ఫలితంగా 400 దాటాలన్న ఎన్డీయే కల నెరవేరేలా కనిపించడం లేదు. అయితే దక్షిణాదిలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు, తమిళనాడు, కర్నాటక, కేరళ నుంచి బిజెపికి ఎక్కువ సీట్లు రావచ్చని అంచనా వేస్తున్నారు. నితీష్ కుమార్, ఓంప్రకాష్ రాజ్‌భర్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ వంటి మిత్రపక్షాల నేతల ఈసారి ఎన్డీయేకు బలహీన మైన భాగస్వా ములుగా మారారు. అన్నింటికి మించి ఎపిలో టిడిపి బలమైన నేస్తంగా అవతరిస్తో ంది. తాజా అంచనలా ప్రకారం అక్కడ ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావడమే గాకుండా బిజెపికి ఒకటి,రెండు పార్లమెంట్ సీట్లు వచ్చేలా ఉన్నాయి.





# వేములవాడ రాజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు....!

- **శివనామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం.**
- **దర్శనానికి నాలుగు గంటల సమయం.**
- **క్యూలైన్లో గంటలకొద్దీ నిల్చోని మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు.**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ – 03 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి సోమవారం భక్తులు పోటెత్తారు. భక్తులు వేకువజాము నుండే తలనీలాలు సమర్పించి, ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, కోడె మొక్కు చెల్లింపుకై గంటల కొద్ది క్యూ లైన్ లో నిల్చొని మొక్కలు చెల్లించుకుంటున్నారు. విద్యార్థులకు సెలవులు



ముగుస్తుండడంతో భక్తులు రద్దీ అనూహ్యంగా పెరిగింది. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ధర్మదర్శనం, వంద రూపాయల శీఘ్ర దర్శనం, కోడెల క్యూ లైన్లు పూర్తిగా భక్తులతో నిండిపోయాయి.స్వామి వారి దర్శనానికి దాదాపు 4 గంటల సమయం పడుతోంది.. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వాహనాలతో పార్కింగ్ స్థలం పూర్తిగా నిండిపోయింది. రాజన్నను దర్శించుకున్న భక్తులు అనుబంధ ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో రామకృష్ణారావు భక్తులు నిల్చుని ఉన్న క్యూలైన్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# కౌంటింగ్ సెంటర్ వద్ద పోలీస్ భద్రతను పర్యవేక్షించిన రామగుండం పోలీస్ కమీషనర్









## కౌంటింగ్ బందోబస్త్ విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు ఆదేశాలు

జ్యోతి నగర్ జూన్ 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహణకు భద్రత పరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో రేపు జరగబోయే ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి చేయవలసిన విదుల పై పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని రామగిరి లో పోలీస్ అధికారులకు, సిబ్బందికి బ్రీఫింగ్ సమావేశంలో ఆదేశాలు జారీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ .. కమీషనరేట్ వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. విధుల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసేలా నిబద్దత తో విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు తమ వద్ద ఉన్న సిబ్బంది పూర్తి సమాచారం తెలిసి ఉండాలని, తమకు అప్పగించిన విధులపై రోల్ క్లారిటీ ఉండాలని సూచించారు. అనంతరం కౌంటింగ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. కౌంటింగ్ సెంటర్ వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. ట్రాఫిక్ డైవర్షన్ పై అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., గోదావరిఖని ఏసిపి రమేష్ పెద్దపల్లి ఏసి బిజీ కృష్ణ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసిపి జాడి నరసింహులు, సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహారాష్ట్ర ప్రళితాలపై సర్వత్రా ఉత్కంఠ

తేలనున్న షిండే, అజిత్ పవార్‌ల ప్రభావం

ముంబై,జూన్3( అక్షర న్యూస్

మహారాష్ట్రలో శివసేనను చీల్చి ఏక్‌నాథ్ షిండేను సిఎంగా చేసినా ఎన్÷–డిఎకు పెద్దగా లాభించలేదని ఎగ్జిట్ సర్వేలను బట్టి తెలుస్తోంది. షిండే, అజిత్ పవార్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయారని విశ్లేషణలు వస్తున్నాయి. మంగళవారం పూర్తి ఫలితాలు వెలువడితే అసలు సమాధానం రాగలదు. ఎన్డీయే హయాంలో మహారాష్ట్రలోని 48 స్థానాల్లో బీజేపీ 28 స్థానాల్లో, ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 15 స్థానాల్లో, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 4 స్థానాల్లో, రాష్ట్రీయ సమాజ్ పక్ష్ ఒక స్థానంలో పోటీ చేశాయి. ఎగ్జిట్ పోల్ ప్రకారం, బీజేపీ తన కోటాలోని 28 సీట్లలో 18 మాత్రమే గెలుచుకోనుంది. షిండే వర్గానికి చెందిన శివసేన తన కోటాలోని 15 సీట్లలో 4 గెలుచుకుంటుంది. అజిత్ పవార్ ఎన్సీపీ ఖాతా తెరుచుకునేలా కనిపించడం లేదు. 2019తో పోలిస్తే, బీజేపీ 5 సీట్లు కోల్పోతోంది. షిండే, అజిత్ పవార్ ఏ విధంగానూ బీజేపీకి ప్రయోజనం చేకూర్చలేకపోయారు. అదే సమయంలో విపక్ష ఇండి కూటమిలోని ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన 21 స్థానాల్లో పోటీ చేసి 14 సీట్లు గెలుచుకోనుందని సర్వేలు చెబుతున్నాయి. కాంగ్రెస్ తన కోటాలోని 17 సీట్లలో 5, శరద్ పవార్ పార్టీ 10 సీట్లకు 6 సీట్లు గెలుచుకుంటున్నాయి. ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలు రెండూ లాభాల్లో ఉన్నాయి. బీజేపీ 'అబ్ కీ బార్ 400 పార్' నినాదాన్ని ఇచ్చినప్పుడు, మహారాష్ట్రలో తమకు 45 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని భావించింది. అయితే ఎగ్జిట్ పోల్ గణాంకాలు అంత ప్రోత్సాహకరంగా కనిపించడం లేదు. బీజేపీ ఏకనాథ్ షిండేకు ముఖ్యమంత్రి పదవిని అప్పగించి, అజిత్ పవార్‌ను డిప్యూటీ సీఎంను కూడా చేసింది, కానీ ఇద్దరు నాయకులు తమ చీలిక వర్గాలను బలోపేతం చేయలేకపోయారు. తమకు అంత పెద్ద పదువులు కట్టబెట్టిన బీజేపీకి ఏమాత్రం ఉపయోగపడలేకపోయారు. ఎగ్జిట్ పోల్ ఫలితాల మేరకు ఈ అంచనాలు ఎలా ఉన్నాయన్నది నేటి ఫలితాలతో తేలనుంది.

# భారీ లాభాలు నమోదు చేసిన సూచీలు




ముంబయి,జూన్3( అక్షరం న్యూస్)

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. మళ్లీ మోడీ ప్రభుత్వం ఖాయమన్న ఎగ్జిట్ పోల్ ఫలితాల నేపథ్యంలో మార్కెట్లలో జోష్ కనిపించింది. ఉదయం లాభాలతోట మొదలై భారీ లాభాలతో ముగించాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. దీనికి జీడీపీ గణాంకాలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు తోడవ్వడం మరింత బూస్ట్ ఇచ్చింది. దీంతో ఆరంభం నుంచి మార్కెట్లు ముగిసేవరకు అదే దూకుడు కొనసాగింది. సూచీల లాభాల పరుగుకు రికార్డులు బద్ధలయ్యాయి. మునుపెన్నడూ చూడని సరికొత్త గరిష్ఠాలను సూచీలు నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారి 76,400 మార్కును అందుకోగా.. నిఫ్టీ సైతం 23,200 ఎగువన ముగిసింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.12.50 లక్షల కోట్ల మేర పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 76,583.29 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలోనే దాదాపు 2,700 పాయింట్లు లాభంతో ప్రారంభమవడంతో ఈ ఉత్సాహం కాసేపే అనుకున్నారు. కానీ ఎక్కడా తగ్గేదేలా అన్నట్లుగా దూకుడు సాగింది. ఇంట్రాడేలో 76738.89 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2,507 పాయింట్ల లాభంతో 76,468.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 733.20 పాయింట్ల లాభంతో 24,263.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.14గా ఉంది. సెన్సెక్స్‌లో హెఅక్షరం న్యూస్)చ్‌సీఎల్ టెక్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎల్ అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్ భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.71 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 2,349 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సోమవారం నాటి ట్రేడింగ్‌లో అదానీ గ్రూప్ స్టాక్స్ పరుగులు తీశాయిస్టాక్ మార్కెట్ల కొత్త రికార్డు. ఆ గ్రూప్‌నకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీలూ లాభాల్లో ముగిశాయి. అదానీ పవర్ అత్యధికంగా 16 శాతం మేర లాభపడింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 10.61, అదానీ ఎనర్జీ సొల్యూషనస్ 9.15 శాతం చొప్పున లాభపడ్డాయి. మిగిలిన స్టాక్స్ కూడా 3-8 శాతం మధ్య లాభపడ్డాయి.

## కేంద్ర అధికారంలో యూపిదే కీలక భూమిక

- 80 సీట్లున్న రాష్ట్రంలో బిజెపి క్లీన్ స్వీప్ చేస్తుందా
- రామాలయం, యోగి ప్రభావం ఎంత ?



లక్నో,జూన్3(అక్షరం న్యూస్)

కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో 80 పార్లమెంట్ స్థానాలున్న ఉత్తర్ ప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇక్కడ యోగి ఆదిత్యనాథ్ సిఎం అయ్యాక బిజెపి బలోపేతం అయ్యింది. రామాలయ నిర్మాణం సాకారం కావడం కూడా బలమైన ప్రభావం చూపుతోంది. రామాలయంపై మోడీ పదేపదే ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తూ కూల్చేస్తారని విపరీత వ్యాఖ్యలు కూడా చేశారు. ఈ క్రమంలో ఓటర్లు ఎలా స్పందించారన్నది తేలనుంది. అలాగే ఇవన్నీ ఏ మేరకు ప్రతిఫలించాయన్నది నేడు ఫలితాల ప్రకటనతో తేలనుంది. ఇకపోతే ఇవన్నీ ఉన్నా అతిపెద్ రాష్ట్రంతో పాటు, 80 స్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ఈసారి తన పొత్తుల పరిధిని పెంచుకుంది. ఎన్డీయేలోకి పశ్చిమ యూపీలో జాట్ సామాజికవర్గంలో గట్టి పట్టున్న జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్ పూర్వాంచల్‌లో ఓం ప్రకాష్ రాజ్‌భర్ పార్టీలతో పొత్తు పెట్టుకుంది. అప్నాదళ్, నిషాద్ పార్టీలతో బీజేపీకి ముందు నుంచి పొత్తు కొనసాగుతోంది. ఎగ్జిట్ పోల్ ప్రకారం యూపీలో ఎన్డీయేకు 66 సీట్లు రాగా, భారత కూటమికి 14 సీట్లు రావచ్చని తేలింది. 2019తో పోల్చితే ఎన్డీయేకు రెండు స్థానాలు పెరుగుతున్నాయి. అప్నాదళ్ కూడా తన రెండు స్థానాల్లో విజయం సాధిస్తుంది. బీజేపీ మిత్రపక్షం ఓం ప్రకాష్ రాజ్‌భర్ పార్టీ యూపీలో ఒక స్థానంలో పోటీ చేస్తుంది. ఘోసీ నియోజకవర్గం నుంచి ఆయన తన కుమారుడు అరవింద్ రాజ్‌భర్‌ను పోటీకి దింపారు. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, రాజ్‌భర్ తన కొడుకును గెలిపించేలా కనిపించడం లేదు. యూపీలో బీజేపీ క్లీన్‌స్వీప్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అది నెరవేరేలా కనిపించడం లేదు. ఇది మాత్రమే కాదు, ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన ప్రధాన ఓటు బ్యాంకైన రాజ్‌భర్ సామాజికవర్గంపై కూడా బలమైన పట్టును కొనసాగించలేకపోయారని అర్థమవుతోంది.

# ఖమ్మంలో పకడ్బందీగా ఏర్పాట్లు

**కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**


ఖమ్మం,జూన్3 అక్షరం న్యూస్)

లోకసభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్ లతో కలిసి పరిశీలించారు. శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్, ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల ఈవిఎం యంత్రాల కౌంటింగ్, 7 అసెంబ్లీ సెగ్మెంట్ లలోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ భారత ఎన్నికల కమిషన్ నిర్దేశిరచిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ కోసం ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేశామని, ప్రతి కౌంటింగ్ హాల్ లో 14 కౌంటింగ్ టేబుల్స్, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కౌంటింగ్ విధుల నిర్వహణకు ప్రతి కౌంటింగ్ హాల్ వద్ద ఒక్కో టేబుల్ కు కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో పరిశీలకులు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని ఆయన తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 20 రౌండ్లు, పాలేరు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో 21 రౌండ్లు, మధిర లో 19, వైరాలో 18, కొత్తగూడెం లో 18, అశ్వారావుపేట సెగ్మెంట్ లో 13, పోస్టల్ బ్యాలెట్ ఇటిపిబిఎస్ లతో కలిపి 2 రౌండ్లలో కౌంటింగ్ పూర్తికానున్నట్లు ఆయన అన్నారు. మంగళవారం ఉదయం 8 గంటలకు అన్ని కౌంటింగ్ హాళ్లలో కౌంటింగ్ ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆ÷-లనైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించేందుకు భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ సెంటర్ వద్ద మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహించేలా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి కౌంటింగ్ కు సర్వం సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, జి. గణెలిష్, ఎల్. రాజేందర్, మధు, తహసిల్దార్ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.



## హైదరాబాద్‌తో తెగిన రాజధాని బంధం

**జూన్ 2తో ముగిసిన ఉమ్మడి ఒప్పందం**



హైదరాబాద్,జూన్3 అక్షరం న్యూస్)

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య పదేళ్లపాటు కొనసాగిన ఉమ్మడి రాజధాని హైదరాబాద్ బంధానికి తెరపడింది. జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగిసింది. ఏపీ పునర్విభజన చట్టం- 2014లోని సెక్షన్ 5 ప్రకారం జూన్ 2, 2014 నుంచి హైదరాబాద్ ను ఏపీ, తెలంగాణకు 10 ఏళ్లపాటు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా కేంద్రం ప్రకటించింది కేంద్రం. ఆ గడువు పూర్తి కావటంతో తెలంగాణకు ఇక నుంచి హైదరాబాద్ శాశ్వత రాజధానిగా ఉండనుంది. అయితే విభజన చట్టంలోని సెక్షన్-8 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని ప్రాంతంలో పౌరుల ప్రాణ, ఆస్తి, రక్షణ, భద్రతను కాపాడే బాధ్యతను గవర్నర్‌కు అప్పగించారు. ఇప్పుడీ గడువు ముగియడంతో ఈ బాధ్యతను ప్రభుత్వం చూసుకుంటుంది. ఏపీకి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2015లోనే అమరావతిని రాజధానిగా ప్రకటించి పాలన అందించారు. 2019లో అధికారాన్ని చేజిక్కించుకున్న వైఎస్ జగన్ మూడు రాజధానులు ప్రకటించినప్పటికీ.. అమరావతి కేంద్రంగానే పాలనను కంటిన్యూ చేశారు. ఈ పదేళ్ల కాలంలో పాలన కోసం హైదరాబాద్ లోనూ పలు భవనాలను ఏపీకి కేటాయించారు. రాజ్‌భవన్‌కు సమీపంలో ఉన్న లేక్‌వ్యూ అతిథి గృహాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి కేటాయించారు. ఇప్పుడు హైదరాబాద్ లో ఏపీకి కేటాయించిన కొన్న భవనాల భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొంది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా పదేళ్ల తర్వాత కూడా కొనసాగించాలనే అంశంపై రాజకీయ పార్టీలు ఏవీ స్పందించలేదని ఎక్స్ వేదికగా జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకుడు లక్ష్మీనారాయణ విమర్శించారు. ఇక ఆ దేవుడే ఏపీని ఆదుకోవాలని లక్ష్మీ నారాయణ అన్నారు.మరోవైపు మాజీ పీసీసీ చీఫ్ డా సాకే శైలజానాథ్ విచారం వ్యక్తం చేస్తూ హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరో 10 సంవత్సరాలు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో ఎపిలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వం అమరావతిని నిర్మిస్తే సమస్య తీరుతుంది. లేదా జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే..విశాఖ రాజధాని కానుంది. ఇందులో ఏది జరుగబోతోందన్నది నేటి ఫలితాలను బట్టి తేలనుంది.



## భారీగా డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్,జూన్3(అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పెడ్లర్లను సమూలంగా నిర్మించేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతోంది. టాస్క్ ఫోర్స్, పోలీసు సిబ్బంది రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు.వాహనాలను ఆపి మరీ తనిఖీలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కూకట్ పల్లి పరిధిలోని వడ్డేపల్లి ఎన్ క్లేవ్ లో డ్రగ్స్ అక్రమ రవాణాదారులను పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరు నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్ తీసుకొచ్చి సొమ్ముచేసుకుంటున్న షేక్ ఫరూఖ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 4.1 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## కాంగ్రెస్‌ది ప్రతీకార పాలన

**మండిపడ్డ బాల్క సుమన్**



మంచిర్యాల,జూన్3(అక్షరం న్యూస్)

రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. ప్రతీకార పాలన కొనసాగుతుంది అని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ దాడిలో తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పట్టణ ప్రధాన కార్యదర్శి గడప రాకేష్‌ను బాల్క సుమన్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. పగలతో, కక్షలతో కూడిన పరిపాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు. రాకేష్‌పై హత్యాయత్నానికి ప్రయత్నించిన గుండాలను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో హత్య రాజకీయాలపై కాకుండా జిల్లా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. కార్యకర్తలను కడుపున పెట్టుకొని కాపాడుకుంటాం. వారి జోలికి వస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అని బాల్క సుమన్ తేల్చిచెప్పారు.

## కౌంటింగ్ కేంద్రాల్లో అప్రమత్తంగా ఉండండి

- ఏజెంట్లతో మరోమారు టెలి కాన్ఫరెన్స్‌లో బాబు

అమరావతి,జూన్3((అక్షరం న్యూస్)

కౌంటింగ్ కేంద్రాల్లో తెదేపా, జనసేన, భాజపా కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని తెదేపా అధినేత చంద్రబాబు సూచించారు. ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో కూటమి కౌంటింగ్ ఏజెంట్లతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఓటూ కీలకమేనని గుర్తుంచుకోవాలన్నారు. లెక్కింపు గురించి ఏదైనా అనుమానం వస్తే వెంటనే రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు ఇవ్వాలి. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో వైకాపాకు సుప్రీంకోర్టులోనూ మొట్టికాయలు పడ్డాయి. ఓటమి తట్టుకోలేక ఆ పార్టీ నేతలు హింసకు పాల్పడే ప్రమాదం ఉంది. కూటమి ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దు. అన్ని రౌండ్ల లెక్కింపు పూర్తయ్యేవరకు బయటకు రావొద్దు. కంట్రోల్ యూనిట్ నంబర్ ప్రకారం సీల్‌ని, పోలైన ఓట్లను, కౌంటింగ్‌లో వచ్చిన ఓట్లను సరిచూసుకోవాలి. ఓట్లలో తేడాలు ఉంటే వీవీప్యాట్లు లెక్కిస్తారు అని ఏజెంట్లకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## అధికారం దక్కదనే వైకాపా నేతలు పిచ్చి ప్రేలాపనలు

- టిడిపి నేత బోండా ఉమామహేశ్వరరావు

అమరావతి,జూన్3((అక్షరం న్యూస్):అధికారం పోతోందని వైసీపీ మంత్రులు, సలహాదారులు పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. అధిక అప్పులు చేసి ఏం చేయాలో అర్థం కాక వైసీపీ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. అధికారం పోతోందని తెలిసి వైసీపీ నాయకులకు పిచ్చిపట్టినట్లైందని ఎద్దేవా చేశారు. సోమవారం టీడీపీ కార్యాలయం లో బోండా ఉమామహేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ మంత్రులు, సలహాదారులు టీడీపీ నేతలపై పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని మండిపడ్డారు. 5 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచారని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజల జీవితాలతో వైసీపీ ఆడుకుందన్న్ ÷ర్ అయ్యారు. గత నెల నుంచి రూ. 30 వేల పై చిలుకు అప్పులు తెచ్చారు, ఏంచేశారని ప్రశ్నించారు. ఈ రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్ల అప్పులయ్యాయి. ఈ డబ్బులన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. వైసీపీ ఘోర పరాజయంపాలు కానుందని అన్ని సర్వేలు చెబుతున్నాయన్నారు. బందిపోటు దొంగను పట్టుకోవడానికి ఊరంతా ఏకమైనట్లు జగన్‌ని ఊరి పొలిమేర దాటించడానికి ప్రజలంతా ఏకమయ్యారని సెటైర్లు గుప్పించారు. మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఓటమి భయంతో ఈవీఎంలు పగులగొట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఓటమి భయంతో తిరగబడండని కౌంటింగ్ ఏజెంట్లకు సూచించారన్నారు.

# ప్రమోషన్స్ పెంచిన కల్కి టీమ్

**క్లీంకారకు బుజ్జి బొమ్మ గిఫ్ట్**



హైదరాబాద్,జూన్3అక్షరం న్యూస్)

కల్కి' టీమ్ ప్రమోషన్స్ జోరు పెంచింది. అందులో భాగంగానే సినీ సెలబ్రిటీల పిల్లలకు గిఫ్టులు పంపుతోంది. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ' ఈ చిత్రం జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల బుజ్జి వెహికల్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించిన టీమ్.. దీంతోనే ప్రమోషన్స్‌ను షురూ చేసింది. సినీ సెలబ్రిటీల పిల్లలకు 'కల్కి' టీమ్ గిఫ్టులు అందుతున్నాయి. తాజాగా రామ్ చరణ్ కుమార్తె క్లీంకారకు మూవీ యూనిట్ ఓ బహుమతి అందించింది. అందులో బుజ్జి - భైరవ స్టికర్స్, బుజ్జి బొమ్మ, టీషర్ట్స్ ఉన్నాయి. క్లీంకార వాటితో ఆడుకుంటున్న ఫొటోలను ఉపాసన ఇన్‌స్టాలో షేర్ చేశారు. కల్కి టీమ్‌కు థ్యాంక్స్, 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. అలాగే మరికొంతమంది సెలబ్రిటీల పిల్లలకు కూడా వీటిని పంపనున్నట్లు తెలుస్తోంది. ప్రచారంలో భాగంగానే తాజాగా 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో యానిమేటెడ్ సిరీస్ తీసుకొచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. ప్రభాస్ సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్ హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే అమితాబ్ బచ్చన్, పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## హీరామండి..సెకండ్ సీజన్ ప్రకటన




హైదరాబాద్,జూన్3అక్షరం న్యూస్)

సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కిన 'హీరామండి: ది డైమండ్ బజార్' ఇటీవల విడుదలై సంచలనం సృష్టించింది. భారీ తారాగణంతో పీరియాడిక్ డ్రామాగా రూపొందిన ఈ వెబ్ సిరీస్ బాలీవుడ్ ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. తన సినిమాల్లాగే దీన్ని కూడా సంజయ్ చాలా గ్రాండ్‌గా తెరకెక్కించారు. ఇప్పుడీ సిరీస్‌కు సీజన్ 2ను ప్రకటించి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. మొదటి పార్ట్‌కు కొనసాగింపుగా ఏం చూపనున్నారో వివరించారు. సీజన్2 గురించి సంజయ్‌లీలా భన్సాలీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సిరీస్ కోసం నేను 2022లో 'గంగూబాయి కాఠియావాడి' పూర్తయినప్పటి నుంచి కష్టపడ్డాను. నా తొలి సిరీస్ కావడంతో మరింత కష్టంగా అనిపించింది. బాధ్యతగా భావించి దీని పనులు మొదలుపెట్టినప్పటినుంచి బ్రేక్ లేకుండా పని చేశాను. 'హీరామండి-2'లో వేశ్యలందరూ లాహోర్ వదిలి సినీ పరిశ్రమకు వస్తారు. దేశ విభజన సమయంలో వారందరూ ముంబయి, కోల్‌కతా వెళ్లి స్థిరపడతారు. అక్కడినుంచి ఇండస్ట్రీలోకి ఎలా వచ్చారన్నది చూపనున్నా. సీజన్2లోనూ వాళ్లందరూ డ్యాన్స్ చేస్తారు. అయితే మొదటి పార్ట్‌లో నవాబుల కోసం డ్యాన్స్ చేసినవారు.. రెండో సీజన్‌లో చిత్ర నిర్మాతల కోసం చేస్తారు. ఈ కథతో ముందుకువెళ్లనున్నా. ఎప్పుడవుతుందో చూడాలి' అని తెలిపారు. ఇక సీజన్ 2 ప్రకటించడంలోనూ సంజయ్ తన మార్క్ చూపారు. 100 మంది అమ్మాయిలు అనార్కలీ డ్రెస్‌లో డ్యాన్స్ వేస్తూ.. సీజన్2 ఉన్నట్లు ఆ మూమెంట్స్‌తో తెలిపారు. ఈ వీడియోను నెట్‌ఫ్లిక్స్ షేర్ చేయగా అది అందరినీ ఆకట్టుకుంటోంది. మొదటి భాగానికి మంచి ప్రేక్షకాదరణ వచ్చిందని అందుకే రెండో దాన్ని తెరకెక్కించనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. తొలిభాగంలో మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా, అదితిరావు హైదరీ, రిచా చద్దా, సంజీదా షేక్, షర్మిన్ సెగల్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. రూ.200కోట్లతో రూపొందిన ఫస్ట్‌పార్ట్‌లోని కొన్ని సన్నివేశాలు ఇన్‌స్టాలో ట్రెండ్ సృష్టించాయి.

## అఖండ-2 విలన్‌గా సంజయ్‌దత్ ?

హైదరాబాద్,జూన్3అక్షరం న్యూస్)




'అఖండ 2' స్క్రిప్ట్ పనుల్లో బోయపాటి బిజీబిజీగా ఉన్నారు. ఈ సినిమా కథ పూర్తి శైవత్వం నేపథ్యంలో సాగుతుందని విశ్వసనీయ వర్గాల భోగట్ట. ఇందులో విలన్ పాత్ర అత్యంత శక్తివంతంగా రాసుకున్నారట బోయపాటి. ఆ పాత్రకోసం బాబీడియోల్, సంజయ్‌దత్‌లను కూడా కలిశారట. అయితే.. సంజయ్‌దత్ దాదాపు ఖరారైనట్టు సమాచారం. దక్షిణభారత దేశంలో శైవం ఎంత బలీయంగా ఉంటుందో, ఇక్కడి ఆలయాల ప్రాచుర్యం, వాటి ప్రభావం ఏ స్థాయిలో ఉంటుందో ఈ కథలో వివరించనున్నారట బోయపాటి. బాలయ్య, సంజయ్‌దత్‌ల పాత్రల్ని నువ్వానేనా అనేలా డిజైన్ చేస్తున్నారట. ప్రస్తుతం కె.ఎస్.రవీంద్ర దర్శకత్వంలో బాలయ్య నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అయ్యాక. బోయపాటి సినిమా ఉంటుందని తెలుస్తున్నది.

# కల్కితో పోటీ పడేలా ఇంద్రాణి

**అదే తరహాలో పాత్రలు, సన్నివేశాలు**

హైదరాబాద్,జూన్3అక్షరం న్యూస్)

తెలుగు ప్రజలు ఇప్పుడు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా ఏదైనా ఉందంటే అది ప్రభాస్ నటించిన కల్కి మాత్రమే. మరి కొద్ది రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్ననేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు రెట్టింపు కూడా చేశారు. ఈక్రమంలో గ్లిమ్స్, టీజర్‌లు రిలీజ్ చేసి సినిమాపై అంచనాలను పెంచేశారు. తాజాగా చిత్రంలో ఓ ముఖ్య భూమి పోసిస్తున్న బుజ్జి అనే కారుకు సంబంధించి వీడియోను విడుదల చేసి ఆసక్తిని మరింత పెంచేశారు. అయితే కల్కి సినిమాకు పోటీగా అచ్చం అలాంటి కథాకథనాలతో, క్యారెక్టర్స్‌తో ఓ చిత్రం సిద్దమైంది. అది కూడా తెలుగులోనే వస్తుండడం గమనార్హం.




అయితే ఇది మన దేశంలోనే ఫస్ట్ టైం సూపర్ ఉమెన్ నేపథ్యంలో రూపొందిన చిత్రం అవడం విశేషం. ఆ సినిమా పేరు 'ఇంద్రాణి . యానీయా ప్రధాన పాత్రలో నటిస్తోండగా జిల్, సుప్రీమ్ సినిమాల్లో విలన్‌గా నటించిన కభీర్ సింగ్ ఈ చిత్రంలో సూపర్ విలన్‌గా నటిస్తోన్నారు. స్టీఫెన్ పల్లం దర్శకత్వం వహించారు.

తాజాగా విడుదల చేసిన ఈ చిత్రం ట్రైలర్‌ను చూస్తే కల్కి సినిమాతో చాలా సారూప్యతలు ఉన్నట్లు తెలుస్తోంది. కల్కిలో బుజ్జి అనే రోబో ఉన్నట్లే ఈ సినిమాలో చిట్టి అనే అదే టైపు, అదే తరహా రోబో కూడా ఉండడంతో పాటు 2021 ఏడీ అంటూ సినిమా జరిగే సమయాన్ని కూడా చూయించారు. ఇలా సినిమా అసాంతం చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. పైగా ఈ సినిమాను ఫ్యూచరిస్టిక్ వరల్డ్ నేపథ్యంలో ఆద్యంతం విజువల్ ఎఫెక్ట్స్ తో తెరకెక్కించారు. ఈ సినిమా ట్రైలర్ విడుదల సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ భవిష్యత్‌లో భారతదేశం టెక్నాలజీ ఏ విధంగా ఉండబోతుందో ఈ సినిమాలో చూపించబోతున్నామని, ఓ రోబో కూడా ఉంటుందని, వీఎఫ్ఎక్స్ వర్క్ మంచిగా వచ్చిందని అందరినీ అకట్టుకుంటుందన్నారు.

ఇదిలాఉండగా ఈ సినిమాను కల్కి సినిమాకు రెండు వారాలు ముందుగానే ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. కల్కి జూన్ 27న విడుదల కానుండగా ఈ 'ఇంద్రాణి అంతుకుఉందే చిత్రం జూన్ 14న రిలీజ్ కానుంది.


# ఎన్టీఆర్ దేవరతో పోటీపడనున్న రజనీ వేట్టయాన్

**దసరా సందర్భంగా అక్టోబర్ పదిన విడుదలకు సిద్ధం**





హైదరాబాద్,జూన్3అక్షరం న్యూస్)

అగ్ర కథానాయకుడు రజనీకాంత్తన రాబోయే సినిమాల అప్‌డేట్స్ షేర్ చేశారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా హిమాలయాలకు వెళ్లిన ఆయన అక్కడ సాధువులతో సమయం గడుపుతున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. తాజాగా మీడియాతో మాట్లాడుతూ అప్‌కమింగ్ సినిమాలు 'కూలీ', 'వేట్టయాన్'లకు సంబంధించిన వివరాలను పంచుకున్నారు. వేట్టయాన్' దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. నా పాత్ర షూటింగ్ పూర్తయింది. ఇతర నటీనటులకు సంబంధించిన కొన్ని సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. అలాగే లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' చేస్తున్నా. దాని షూటింగ్ జూన్ 10 నుంచి ప్రారంభించనున్నారు' అని తెలిపారు. తన ఆధ్యాత్మిక యాత్ర గురించి మాట్లాడుతూ.. 'ప్రతి ఏడాది ఇలా యాత్ర చేయడం వల్ల కొత్త అనుభూతి పొందుతాను. అందరికీ ఇలాంటి ప్రయాణం అవసరం. దీనివల్ల ప్రశాంతత లభిస్తుంది. దైవంపై నమ్మకం పెరుగుతుంది' అన్నారు. రజనీకాంత్ ఈ అప్‌డేట్ ఇచ్చిన దగ్గర నుంచి సోషల్ మీడియాలో 'దేవర' వర్సెస్ 'వేట్టయాన్' చర్చ మొదలైంది. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'దేవర'. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం మొదటి పార్ట్‌ను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రం తమిళంలోనూ రిలీజ్ కానుంది. దీంతో ఆ తేదీన బాక్సాఫీస్ వద్ద పోరు ఖాయమంటున్నారు సినీ ప్రియులు. 'వేట్టయాన్' విషయానికొస్తే.. టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఇందులో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి.





# భారతీయుడు-2 విడుదలకు సిద్ధం

భారతీయుడు 2'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కమల్‌హాసన్. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. 28ఏళ్ల క్రితం వీళ్లిద్దరి కలయికలో వచ్చిన విజయవంతమైన సినిమా 'భారతీయుడు'కు కొనసాగింపుగా రూపొందింది. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. కాజల్ కథానాయిక. రకుల్‌ప్రీత్ సింగ్, సిద్దార్థ్, బ్రహ్మానందం తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా జులై 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చెన్నైలో ఇటీవల పాటల విడుదల వేడుక నిర్వహించారు. శింబు, లోకేశ్ కనగరాజ్, నెల్సన్, ఏఎం రత్నం తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 28 ఏళ్ల క్రితం నేను శివాజీ గణెళిశన్‌తో ఓ సినిమా చేద్దామనుకుంటున్న సమయంలోనే శంకర్ 'భారతీయుడు' కథతో నా దగ్గరకు వచ్చారు. ఆ కథలు రెండూ కొంచెం దగ్గరగా ఉండటంతో శివాజీ గణెళిశన్‌కు చెప్పా. ఆయన 'శంకర్‌తోనే సినిమా చేయండి.. మనం ఇప్పటికే ఎన్నో చిత్రాలు కలిసి చేశామ'ని నాతో అన్నారు. ఆ ఒక్క మాట, నమ్మకంతో 'భారతీయుడు' చేశా. అప్పట్లోనే నేను సీక్వెల్ చేద్దామని అడిగా. కానీ, శంకర్ కథ రెడీగా లేదన్నారు. మళ్లీ 28ఏళ్లకు 'భారతీయుడు 2' చేశాం. నిర్మాత సుభాస్కరన్ వల్లే ఈ చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. ఆయన మాపై పెట్టిన నమ్మకమే ఈ సినిమా. అనిరుధ్ దీనికి అద్భుతమైన సంగీతమందించారు' అన్నారు. 'భారతీయుడు తాత మంచి వాళ్లకు మంచివాడు.. చెడ్డవాళ్లకు చెడ్డవాడు. కమల్‌హాసన్ 360డిగ్రీల కంటే ఒక డిగ్రీ ఎక్కువ నటించే సత్తా ఉన్న నటుడు. 70 రోజుల పాటు మేకప్‌తో నటించారు. ఆయన లాంటి నటుడు ప్రపంచంలోనే లేరు. తనతో 'భారతీయుడు 2', 'భారతీయుడు 3' చేయడం ఆనందంగా ఉంది. ఈ రెండూ 'భారతీయుడు' కంటే పెద్ద హిట్ అవుతాయి' అన్నారు దర్శకుడు శంకర్. ఈ కార్యక్రమంలో అనిరుధ్, బాబీ సింహా, గుల్షన్ గ్రోవర్, జ్ఞానాంబిక, బ్రహ్మానందం, రకుల్, కాజల్ తదితరులు పాల్గొన్నారు.



# శిఖర్ ధావన్‌పై వేటు..!!?



హైదరాబాద్,జూన్3 అక్షరం న్యూస్)
ఐపీఎల్ 2024 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ దారుణంగా విఫలమైంది. 14 మ్యాచ్‌లకు ఐదు మాత్రమే గెలిచిన పంజాబ్ కింగ్స్.. పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఆ జట్టు కేవలం రెండు సార్లు మాత్రమే ప్లే ఆఫ్స్ చేరింది. అందులో ఒకసారి ఫైనల్ చేరి తృటిలో టైటిల్ చేజార్చుకుంది. జట్టులోని ప్రధాన ఆటగాళ్లు గాయపడటం.. అదృష్టం కలిసిరాక గెలవాల్సిన మ్యాచ్‌ల్లో ఓటమిపాలవ్వడం పంజాబ్ ప్లే ఆఫ్స్ అవకాశాలను దెబ్బతీసింది. కెప్టెన్ శిఖర్ ధావన్ గాయంతో సీజన్ మధ్యలోనే జట్టుకు దూరమవ్వడం.. జానీ బెయిర్ స్టో పేలవ ఫామ్, లియామ్ లివింగ్ స్టోన్ గాయంతో ఇబ్బంది పడటం పంజాబ్ కింగ్స్ కొంపముంచింది. వచ్చే ఏడాది మెగా వేలం జరగనున్న నేపథ్యంలో పంజాబ్ కింగ్స్.. తమ జట్టును ప్రక్షాళన చేసే అవకాశం ఉంది. కెప్టెన్ శిఖర్ ధావన్‌తో పాటు స్టార్ ప్లేయర్లు అయిన జానీ బెయిర్ స్టోలకు గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటైన్ పాలసీ ఇంకా ఖరారు కాలేదు. కానీ 3ం1 రిటెన్షన్‌కు అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఫ్రాంచైజీలు ముగ్గురిని నేరుగా రిటైన్ చేసుకోనుండగా.. మరొకరిని ఆర్‌టీఎమ్(రైట్ టు మ్యాచ్) కింద తీసుకోవచ్చు. ఈ రూల్ ప్రకారం వేలంలో ఏదైనా జట్టు తమ ఆటగాడిని కొనుగోలు చేస్తే ఆర్‌టీఎమ్ కింద ఆ ధరను చెల్లించి రిటైన్ చేసుకోవచ్చు. రిటైన్ పాలసీ ప్రకారం ఒక జట్టు గరిష్ఠంగా నలుగురిని(3ం1) మాత్రమే అంటిపెట్టుకోవాల్సి ఉంటుంది. ఇందులో ముగ్గురు భారత క్రికెటర్లు, ఒక విదేశీ క్రికెటర్ లేదా ఇద్దరు భారత క్రికెటర్లు, ఇద్దరు విదేశీ క్రికెటర్లు మాత్రమే ఉండాలి. మరోవైపు 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని ఫ్రాంచైజీలు బీసీసీఐని కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ డిమాండ్‌ను బీసీసీఐ అధికారులు తప్పుబట్టినట్లు తెలుస్తోంది. 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న తర్వాత మెగా వేలం నిర్వహించడం ఎందుకు? అనే వాదన వ్యక్తమైనట్లు సమాచారం. ఐపీఎల్ రిటెన్షన్ పాలసీ ప్రకారం నలుగురికే అవకాశం ఉంటే పంజాబ్ కింగ్స్.. సామ్ కరణ్, అర్ష్‌దీప్ సింగ్, జితేశ్ శర్మ, శశాంక్ సింగ్‌లను తీసుకునే ఛాన్స్ ఉంది. కెప్టెన్ శిఖర్ ధావన్‌తో పాటు జానీ బెయిర్ స్టో, లియామ్ లివింగ్ స్టోన్ వంటి స్టార్ ఆటగాళ్లకు ఆ జట్టు గుడ్ బై చెప్పే అవకాశాలున్నాయి. మెగా వేలం జరిగే సమయానికి బెయిర్ స్టో, లివింగ్ స్టోన్ సూపర్ ఫామ్‌లో ఉంటే మాత్రం వారి పేర్లను పరిశీలించవచ్చు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన శిఖర్ ధావన్‌కు పంజాబ్ కింగ్స్ మాత్రం ఉద్వాసన పలకనుంది. 38 ఏళ్ల వయసున్న శిఖర్ ధావన్‌ను తీసుకొని పంజాబ్ కింగ్స్ రిస్క్ చేయలేదు. ఈ క్రమంలోనే ఆ జట్టు వేలంలో కొత్త కెప్టెన్‌ను ఎంచుకునే ఛాన్స్ ఉంది. వేలంలోకి రోహిత్ శర్మ అందుబాటులోకి వస్తే మాత్రం పంజాబ్ అతనిపై కోట్లు కుమ్మరించే అవకాశం ఉంది.

## ప్రపంచకప్ చూడాలని లేదు..

**రియాన్ పరాగ్ సంచలన వ్యాఖ్యలు!**



హైదరాబాద్,జూన్3 అక్షరం న్యూస్)
టీ20 ప్రపంచకప్ 2024 కోసం ఎంపిక చేసిన భారత జట్టులో తనకు స్థానం దక్కపోవడంపై రాజస్థాన్ రాయల్స్ యువ ఆటగాడు రియాన్ పరాగ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈసారి ప్రపంచకప్ చూడాలనే ఆసక్తి తనకు లేదని పరాగ్ తెలిపాడు. ఒకవేళ భారత జట్టులో ఉంటే.. టాప్-4 టీమ్‌లు గురించి ఆలోచించేవాడిని అని పేర్కొన్నాడు. ఐపీఎల్ 2024లో అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్న రియాన్.. ప్రపంచకప్ కోసం తీసుకుంటారనే చర్చ వచ్చింది. కానీ బీసీసీఐ సెలక్టర్లు మాత్రం అతడికి షాక్ ఇచ్చారు. టీ20 ప్రపంచకప్ 2024లో మ్యాచ్‌లు జరుగుతున్నాయి. భారత్ తన తొలి మ్యాచ్‌ను జూన్ 5న ఐర్లాండ్‌తో తలపడనుంది. ఇప్పటికే వార్మప్ మ్యాచ్‌లో బంగ్లాపై అద్భుత విజయం సాధించిన భారత్ జోష్ మీదుంది. ఈ మ్యాచ్ కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో రియాన్ పరాగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేను వటీ20 ప్రపంచకప్ జట్టులో ఉండుంటే ఏమమవుతుందనే కంగారు ఉండేది. ఇప్పుడీ నేను టీమ్‌లో లేను. కాబట్టి నాకు పెద్దగా ఆసక్తి లేదు. టాప్-4లో ఎవరు ఉంటారనే దానిపై చర్చ నడుస్తోంది. ఇప్పుడే సమాధానం చెబితే కొన్ని జట్లపై పక్షపాతం చూపించినట్లవుతుంది' అని రియాన్ అన్నాడు.'నిజాయతీగా చెప్పాలంటే అసలు ఈసారి ప్రపంచకప్‌ను చూడాలని నాకు లేదు. మ్యాచ్ చివరికి ఎవరు గెలుస్తారనేది మాత్రమే చూస్తా. నేను ఒకవేళ జట్టులో ఉంటే అప్పుడేమైనా టాప్ -4 టీమ్‌లు గురించి ఆలోచించేవాడినేమో. ఇక మైదానంలో విరాట్ కోహ్లి చూపించే జోష్‌ను ఎవరూ అందుకోలేరు. అతడు అత్యుత్తమ బ్యాటర్' అని రియాన్ పరాగ్ పేర్కొన్నాడు. గతేడాది ఐపీఎల్‌లో పెద్దగా రాణించని రియాన్.. తన ప్రవర్తనతో మాత్రం నిత్యం వార్తల్లో నిలిచాడు. ఈసారి మాత్రం అద్భుత ఆటతీరును ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందాడు. ఐపీఎల్ 2024లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 14 మ్యాచ్‌ల్లో 573 పరుగులు చేశాడు.

# ఐర్లాండ్‌తో ఆడే భారత తుదిజట్టు ప్రకటన





హైదరాబాద్,జూన్3 అక్షరం న్యూస్)
భారత జట్టు మహా సమరానికి సిద్ధమైంది. వన్డే వరల్డ్ కప్‌ను తృటిలో చేజార్చుకున్న టీమిండియా టీ20 ప్రపంచకప్ లక్ష్యంగా వేట మొదలుపెట్టనుంది. గ్రూప్-ఏలో భాగంగా ఐర్లాండ్‌తో బుధవారం తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ సేన హాట్ ఫేవరేట్. అయితే మ్యాచ్ కంటే తుదిజట్టులో ఏఏ ఆటగాళ్లకు స్థానం దక్కుతుందనే ఉత్కంఠ మొదలైంది. మునుపెన్నడూ లేని విధంగా పొట్టి కప్‌లో ఇరవై దేశాలు బరిలోకి దిగుతున్నాయి. నాలుగు గ్రూప్‌లుగా విడిపోయి సూపర్-8 బెర్త్ కోసం పోటీపడుతున్నాయి. తదుపరి దశకు భారత్ చేరుకోవడం సులువే. గ్రూప్-ఏలో టీమిండియాతో పాటు ఐర్లాండ్, పాకిస్థాన్, కెనడా, అమెరికా జట్లు ఉన్నాయి. పాకిస్థాన్ మినహా మిగిలిన జట్లన్నీ పసికూనలే. అయితే ప్రారంభ మ్యాచ్‌లో అమెరికా, కెనడా ఆడిన తీరుతో అన్ని జట్లూ అలెర్ట్ అయ్యాడు. పొట్టి ఫార్మాట్‌లో ఏ జట్టును తేలికగా తీసుకోవద్దనే అభిప్రాయానికి వచ్చాయి. టీ20 ఫార్మాట్‌లో ఐర్లాండ్‌తో భారత్ ఇప్పటివరకు ఏడు మ్యాచ్‌లు ఆడింది. అన్నింట్లోనూ టీమిండియాదే విజయం. అయితే బుధవారం మ్యాచ్‌కు ఆతిథ్యం ఇస్తున్న న్యూయార్క్ డ్రాప్ ఇన్ పిచ్‌కు తగ్గట్లుగా జట్టు కూర్పును సిద్ధం చేయాలని రోహిత్-ద్రవిడ్ ప్రణాళికలు రచిస్తున్నారు. ఐర్లాండ్‌ను తేలికగా తీసుకోకుండా పూర్తి సామర్థ్యంతో బరిలోకి దిగాలని భావిస్తున్నారు. యశస్వీ జైస్వాల్‌ను ఓపెనర్‌గా బరిలోకి దించాలని, కోహ్లినే వన్‌డౌన్‌లో కొనసాగించాలని ప్లాన్ చేస్తున్నారు

ఐపీఎల్-2024లో ఓపెనర్‌గా వచ్చిన కోహ్లి పరుగుల వరద పారించాడు. 15 మ్యాచ్‌ల్లో 741 పరుగులతో ఆరెంజ్ క్యాప్‌ను అందుకున్నాడు. ఈ నేపథ్యంలో కోహ్లినే ఓపెనర్‌గా దించాలని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు. కానీ జట్టు కూర్పు గత సంప్రదాయంగానే కొనసాగించాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తోంది. సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ నాలుగు, అయిదు స్థానాల్లోబీ మ్యాచ్ పరిస్థితులకు తగ్గట్లుగా శివమ్ దూబె, హార్దిక్ పాండ్య బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకునేలా ప్రణాళికలు రచిస్తోంది. సంజు శాంసన్‌ను బెంచ్‌కే పరిమితం చేయాలని భావిస్తోంది. ఇక బుమ్రాతో మరో ఫాస్ట్ బౌలర్‌గా సిరాజ్‌కు బదులుగా అర్షదీప్ సింగ్‌ను ఎంపిక చేయాలని ప్లాన్ చేస్తోంది. బంగ్లాదేశ్ వార్మప్ మ్యాచ్‌లో అర్షదీప్ సత్తాచాటాడు. అతని ప్రదర్శన పట్ల రోహిత్ సంతోషించాడు. కుల్‌దీప్ యాదవ్, రవీంద్ర జడేజాకు స్పిన్ బాధ్యతలు కట్టబెట్టనున్నారు.

భారత తుది జట్టు (అంచనా):
రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్, శివమ్ దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్

టీ20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసిన టీమిండియా:
రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్) సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

రిజర్వ్ ప్లేయర్లు: శుబ్‌మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

## టీ20 వరల్డ్ కప్ ప్రైజ్ మనీ ప్రకటించిన ఐసీసీ



హైదరాబాద్,జూన్3 అక్షరం న్యూస్)
జూన్ రెండున టీ-20 ప్రపంచ కప్ 2024 ప్రారంభమైంది. ఈ సారి వెస్టిండీస్, అమెరికాలు వేదికకానున్నాయి. ఈ సారి టీంలపై డబ్బుల వర్షం కురవనుంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ20 వరల్డ్ కప్ ప్రైజ్ మనీ ప్రకటించింది. 2024 గెలిచిన జట్టు సుమారు రూ. 20.36 కోట్లు (%వి%2.45 మిలియన్లు) అందుకుంటుంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి విజేత జట్టు ఇంత మొత్తం అందుకోవడం విశేషం. అయితే ఫైనల్‌లో ఓడిన జట్టు అంటే రన్నరప్‌గా నిలిచిన జట్టుకు దాదాపు రూ. 10.64 కోట్లు (%వి%1.28 మిలియన్లు) అందజేయనున్నారు. సెమీ-ఫైనల్‌కు చేరుకునే మిగిలిన రెండు జట్లకు సమాన మొత్తంలో రూ. 6.54 కోట్లు (%వి%787,500) ఇస్తారు. ఈసారి టీ20 ప్రపంచకప్‌లో 20 జట్లు పాల్గొంటున్నాయి. ప్రతి జట్టుకు ఐసీసీ కొంత మొత్తాన్ని అందజేస్తుంది. సూపర్-8 (రెండో రౌండ్) దాటి ముందుకు సాగని ప్రతి జట్లకు %వి%382,500 (సుమారు రూ. 3.17 కోట్లు) అందుతాయి. తొమ్మిదో స్థానం నుంచి 12వ స్థానాల్లో నిలిచిన జట్లకు ఒక్కొక్కరికి %వి%247,500 (సుమారు రూ. 20.57 కోట్లు) అందుతాయి. 13 నుంచి 20వ ర్యాంక్‌లో ఉన్న జట్లకు ఒక్కొక్కరికి %వి%225,000 (సుమారు రూ. 1.87 కోట్లు) ఇస్తారు. %టి%20 ప్రపంచ కప్ కోసం మొత్తం %వి%11.25 మిలియన్ (సుమారు రూ. 93.51 కోట్లు) ప్రైజ్ మనీ ఫిక్స్ చేశారు.

**విజేత: దాదాపు రూ. 20.36 కోట్లు, రన్నరప్: రూ. 10.64 కోట్లుసెమీ-ఫైనల్: రూ. 6.54 కోట్లు, రెండో రౌండ్‌లో ఔట్: రూ. 3.17 కోట్లు, 9 నుంచి 12వ ర్యాంక్‌లో ఉన్న జట్లు: రూ. 2.05 కోట్లు, జట్లు 13 నుంచి 20వ ర్యాంక్: రూ. 1.87 కోట్లు, మొదటి, రెండవ రౌండ్‌లలో విజేతలు: రూ. 25.89 లక్షలు**

## రిథమ్‌ను అందుకోవడంపై శ్రమించాలి



హైదరాబాద్,జూన్3 అక్షరం న్యూస్)
జూన్ 5న ఐర్లాండ్‌తో భారత్ తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ న్యూయార్క్‌లోని నాసౌవ్ కౌంటీ స్టేడియంలో జరగనుంది. జూన్ 9న పాకిస్తాన్, 12న అమెరికాతో మ్యాచ్‌లు కూడా ఇదే మైదానంలో ఆడాల్సి ఉంది. బంగ్లాదేశ్‌తో వార్మప్ మ్యాచ్ కూడా నాసౌవ్‌లోనే జరిగింది. అయితే ఈ మైదానంలో ఆడేటప్పుడు ఆటగాళ్లు చాలా జాగ్రత్తగా ఉండాలని టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ హెచ్చరించాడు. భారత జట్టు ప్రస్తుతం నాసౌవ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న విషయం తెలిసిందే.'నాసౌవ్ కౌంటీ స్టేడియం చాలా సాఫ్ట్‌గా ఉంది. ఫీల్డింగ్ చేసేటప్పుడు ప్లేయర్స్ చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇక్కడ కండరాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ అంశంపై ఆటగాళ్లు దృష్టి సారించాలి. మైదానం స్పాంజీలా అనిపించింది. మైదానం కింద ఎక్కువగా ఇసుకతో నింపినట్లు ఉంది. రిథమ్‌ను అందుకోవడంపై శ్రమించాలి. వార్మప్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు రాణించారు. బౌలింగ్‌లోనూ ఆధిపత్యం ప్రదర్శించారు. పిచ్ ఎలా ఉందనే దానిపై మాకు ఓ అవగాహన వచ్చింది. వార్మప్ మ్యాచ్‌ను చూసేందుకూ అభిమానులు రావడం సంతోషంగా అనిపించింది' అని రాహుల్ ద్రవిడ్ తెలిపాడు.

## ఒమన్‌పై నమీబియా థ్రిల్లింగ్ విక్టరీ

హైదరాబాద్,జూన్3 అక్షరం న్యూస్)
టీ20 వరల్డ్ కప్‌లో పుష్కర కాలం తర్వాత సూపర్ ఓవర్ పోరు జరిగింది. బార్బడోస్ వేదికగా సూపర్ ఓవర్‌కు దారితీసిన మ్యాచ్‌లో ఒమన్‌పై నమీబియా థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. స్లో పిచ్‌పై సాగిన ఈ మ్యాచ్ ఆద్యంతం హెూరాహెూరీగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ 19.4 ఓవర్లలో 109 పరుగులకు ఆలౌటైంది. ఖలీద్ కైల్ (34బీ 39 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) టాప్ స్కోరర్. ట్రంపెల్మన్ (4/21) నాలుగు వికెట్లు, డేవిడ్ వైసే (3/28) మూడు వికెట్లతో సత్తాచాటారు. ఛేదనలో నమీబియా 20 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 109 పరుగులే చేయడంతో మ్యాచ్ టైగా ముగిసింది. చివరి బంతికి రెండు పరుగులు చేయాల్సిన తరుణంలో నమీబియా ఒక్క పరుగే సాధించింది. జేన్ ఫ్రైలింక్ (45బీ 48 బంతుల్లో, 6 ఫోర్లు) పోరాడాడు. ఒమన్ బౌలర్ మెహ్రాన్ ఖాన్ (3/7) మూడు వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అనంతరం సూపర్ ఓవర్‌లో నమీబియా చెలరేగింది. 21 పరుగులు సాధించింది. డేవిడ్ వైసే తొలి నాలుగు బంతుల్లో 13 పరుగులు సాధించాడు. తొలి బంతిని సిక్సర్‌గా మలిచిన డేవిడ్ రెండో బంతిని బౌండరీకి తరలించాడు. చివరి రెండు బంతుల్ని ఎరాస్మస్ రెండు ఫోర్లు కొట్టాడు. అయితే సూపర్ ఓవర్ ఛేదనలో ఒమన్ వికెట్ కోల్పోయి 10 పరుగులే చేసింది. అయితే టీ20 వరల్డ్ కప్‌లో ఓ మ్యాచ్ టై అవ్వడం ఇది నాలుగో సారి. 2007లో జరిగిన తొలి టీ20 ప్రపంచకప్‌లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ టైగా ముగిసింది. అయితే అప్పటికీ సూపర్ ఓవర్ అమల్లోకి రాలేదు. బౌల్ అవుట్‌తో విజేతను ప్రకటించారు. ఈ బౌల్ అవుట్‌లో పాక్‌పై భారత్ పైచేయి సాధించింది. 2012 వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్-శ్రీలంక మ్యాచ్ టై అవ్వడంతో తొలిసారి సూపర్ ఓవర్ నిర్వహించారు. దీనిలో లంక గెలిచింది. 2012 టీ20 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్-న్యూజిలాండ్ మ్యాచ్ కూడా టైగా ముగిసింది. ఈ సూపర్ ఓవర్‌లోనూ కివీస్ ఓటమిపాలైంది. పుష్కరకాలం తర్వాత ఇవాళ ఒమన్-నమీబియా మ్యాచ్ టై అయ్యింది. సూపర్ పోరులో నమీబియా విజయం సాధించింది. అయితే ఈ నేపథ్యంలో పాకిస్థాన్ అభిమానులు నెట్టింట్లో విపరీతంగా బాధపడుతున్నారు. తొలి ప్రపంచకప్ సమయంలోనూ సూపర్ ఓవర్ నిర్వహిస్తే తమ జట్టు గెలిచే అవకాశాలు ఉండేయని కామెంట్లు చేస్తున్నారు.

## విత్తనాల దుకాణంలు తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు



**చొప్పదండి/ కరీంనగర్ జూన్ 03 (అక్షరం న్యూస్ ):** సోమవారం రోజున చొప్పదండి లో, కాట్నపల్లి గ్రామంలో విత్తనాల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈయొక్క తనిఖీ లలో చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణా, వ్యవసాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**- రైతులపట్ల సేవ దృక్పథంతో వ్యాపారాలు చేయాలి..**
**- తహాశీల్దార్ రమాదేవి**



**మహబూబాబాద్/పాఖాల కొత్తగూడ /జూన్ 03/అక్షరం న్యూస్:** రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్థానిక తహాశీల్దార్ రమాదేవి హెచ్చరించారు. సోమవారం స్థానిక తహాశీల్దార్ రమాదేవి, మండల వ్యవసాయాధికారి జక్కుల ఉదయ్, ఎస్సై దిలీప్ లు ఫర్టిలైజర్ షాపులను తనిఖీలను మూకుమ్మడి దాడులు చేపట్టారు. ముందుగా షాపులలో స్టాక్ రిజిష్టర్ వివరాలు ఏ కంపెనీ మందులు విక్రయిస్తున్నారని బిల్ బుక్కులు రాస్తున్నారా స్టాక్ బోర్డు పై నిల్వలను రాస్తున్నారా లేదా పరిశీలించారు. ఈ సంధర్భంగా తహాశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని నాణ్యమయిన ప్రభుత్వము అనుమతి ఉన్న మందులను విక్రయించాలని సూచించారు. ఎరువులు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయించినట్లు దృష్టికి వస్తే సదరు వ్యాపారుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యాపారస్తులు వ్యవసాయ రంగానికి వ్యాపార లాభాల కొరకు కాకుండా సేవా దృక్పథంతో రైతుల సంక్షేమం కోసం నాణ్యమైన వాటిని విక్రయించాలని కోరారు. ఈ దాడుల్లో ఏ ఈ ఓ రాజు పాల్గొన్నరు.

## పిల్లుట్లలో మహిళపై దాడి ఘటనలో కేసు నమోదు...

**- ఎస్ఐ మహిపాల్ రెడ్డి...**

**శివ్వంపేట :** భూమి కొనుగోలు విషయంలో మహిళపై దాడి చేసిన ఘటనలో యువకునిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం పిల్లుట్ల గ్రామానికి చెందిన గుల్లయ్యగారి మధు, ఇదే గ్రామనికి చెందిన బోను మానెమ్మ ఇద్దరు కలిసి 20 సంవత్సరాల క్రితం అర ఎకరం పురాతన వ్యవసాయ బావిని ఖరీదుకు కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు చేసిన బావిని పూడ్చితే అందులో వ్యవసాయం చేసుకోవచ్చని భావించి 10 సంవత్సరాల క్రితం కొంతమేర బావిని పూడ్చి వేశారన్నారు. మిగిలిన ప్రాంతంలో వర్షానికి నీళ్లు నిలుస్తుండగా ఇట్టి విషయంలో ఈనెల 1న మధు, మానెమ్మ గొడవ పడగా మణెమ్మను భూతు మాటలు తిట్టి కట్టెతో కొట్టగా ఆమెకు రక్తగాయాలయ్యాయని, మానెమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కొంతాన్ పల్లి టెన్త్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- అపూర్వ కలయికతో సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకొన్న పూర్వ విద్యార్థులు...**



**మెదక్ బ్యూరో, శివ్వంపేట, జూన్03(అక్షరం న్యూస్):** శివ్వంపేట మండలంలోని కొంతాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 సంవత్సరం పదో తరగతి చదివిన విద్యార్థులు సోమవారం అపూర్వ కలయికతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరిగినది. పదో తరగతి చదివి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. బాల్యంలో చదువుకుని ఎన్నో ఏండ్ల తర్వాత కలుసుకున్న సందర్భంలో ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఎవరెవరు ఏయే రంగాలలో స్థిర పడ్డారు, ప్రస్తుతం చేస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. విద్యా, బుద్దులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు సయ్యద్ పరీద్ అహ్మద్, దుర్గారెడ్డి, సత్యం రెడ్డి,సాయిబాబా లను శాలువాలతో ఘనంగా సన్మానించి, ఆశీస్సులు అందుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శేఖులు, శ్రీకాంత్, మహేందర్, దుర్గబాయి, నాగరాణి, పద్మ, విజయబాయి, రాజ్ కుమార్,శ్రీనివాస్, మోహిద్, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక...



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 3/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రెడ్డి బజారులోని పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ప్రస్తుత క్రీడాకారులు, మాజీ క్రీడాకారులు, కబడ్డీ క్రీడ ప్రోత్సాహకులు, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే. జగదీశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో,ప్రభుత్వ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జంగం సిద్ధార్థ సమక్షంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మూడ్ బాలు చౌహన్, అధ్యక్షులుగా గాడిపెల్లి సతీష్, ఉపాధ్యక్షులు మట్ట సైదులు, ప్రధాన కార్యదర్శి తోట సురేష్, కోశాధికారి జలగం నరేందర్ గౌడ్, గౌరవ సలహాదారులుగా డి. వై. గిరి ఎన్నికైన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కి ఎన్నికైన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లాలోని మండల స్థాయి కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, మాజీ క్రీడాకారులు, క్రీడా ఉద్యోగులు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

కొడకండ్ల,జూన్03(అక్షరం న్యూస్):మంగళవారం రోజున పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ వేల విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎవరైనా అతి క్రమిస్తే వారిపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద కేసులు నమోదు చేయబడతాయని కొడకండ్ల మండల ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు.నాలుగవ తేదీన ఎనుమాముల మార్కెట్లో నిర్వహించబడే ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉన్నందున 144 సెక్షన్ అమలు చేయబడటంతో పాటు ఎలాంటి ఊరేగింపులు సభలు సమావేశాలు నిర్వహించేందుకు అనుమతులు లేవు అని ఎస్సై తెలిపారు.

# ఉచిత చేప, రొయ్య పిల్లలకు బడ్జెట్ 200 కోట్లు కేటాయించాలి

**-200 కోట్ల రూపాయలు ను సొసైటీల ఖాతా లలో నగదు జమచేయాలి.**
**-మృగశిర కార్తెను రాష్ట్ర ప్రభుత్వం చేపల పండుగ గా నిర్వహించాలి.**



**చొప్పదండి/ కరీంనగర్,జూన్ 03 (అక్షరం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం జూన్ 8వ తేదీని మృగశిర కార్తెను చేపల పండుగగా ప్రకటించి నిర్వహించాలని, ఈ సంవత్సరం చేప రోయ్యపిల్లల పంపిణీ టెండర్ల విధానం కాకుండా మత్స్య సోసైటీ ఖాతలో నగదు జమచేయాలని, గత పది సంవత్సరాల నుండి చేపల, రొయ్యల పంపీణీ టెండర్లలో జరిగిన అవినీతి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో మత్స్యపరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య శాఖ మంత్రిని నియమించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ మత్స్యకారుల ప్రధాన కార్యదర్శి లేల్లెల్ల బాలకృష్ణ, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున చొప్పదండి నియోజకవర్గం కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో పిట్టల వెంకటేష్ అధ్యక్షతన చొప్పదండి టౌన్ ముదిరాజ్ మత్స్యకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల.బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేటికీ మత్స్య వృత్తిపై ఆధారపడి సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి, రాష్ట్రంలో సుమారు 5500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4 లక్షల 20 వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్రం సాధించుకుని 10సంవత్సరాలు కావస్తున్న మత్స్యకారుల జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదని, తెలంగాణలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమం పట్ల కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 6 నెలలు గడిచిన మత్స్యశాఖకు మంత్రిని నియమించలేదని,జూన్ నెల వస్తున్న ఇప్పటి వరకు మత్స్యకారులకు ఇచ్చే చేప పిల్లల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 200 కోట్లు రూపాయలు కేటాయించి ప్రతీ సొసైటీ బ్యాంక్ అకౌంట్లో నగదు చేయాలని, అదే విదంగా రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం మృగశిర కార్తెను చేపల పండుగ నిర్వహించిందని జూన్ 8 దగ్గరపడుతున్న ఇప్పటికీ ఈ ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం సరైంది కాదని విమర్శించారు. తెలంగాణాలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా భూ దందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు కుంటలు జల వనరులు నదీ పరివాహక ప్రాంతాల భూములను కబ్జాలు చేస్తున్నారు, మరోవైపు పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పట్టణాలలో రసాయనక డ్రైనేజీ మొత్తం చెరువులు కుంటల్లో కలవడం వల్ల మత్స్య సంపద అంతరించిపోతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలవనరులు చెరువులు కుంటలు నదీ పరివాహక ప్రాంతాల భూములను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి పూడికలు తీయించి ఫెన్సింగ్ వేసి జలవనరులను, మత్స్య వృత్తిని కాపాడాలని తెలంగాణా ముదిరాజ్ మత్స కారుల, మత్స కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని,వందలాదిమంది మత్స్యకారులు వృత్తి ప్రమాదంలో చనిపోయి మత్స్య శాఖ నుండి ఎక్స్రేషియో ఇన్సూరెన్స్ అందక ఆ కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయి, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుటుంబాలను అదుకోవాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్ణ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి కల్పించి వలసల నివారణ చేపట్టాలని ఇందుకోసం కబ్జాలకు గురవుతున్న చెరువులు కుంటలను ఉపాధి హామీ పనుల ద్వారా ఫెన్సింగ్ పూడికలు చెరువుల చుట్టూ చింత కుంకుడు సీతా ఫలాలు మామిడి అల్లనేరెడ్డి ఉసిరి చెట్లను నాటించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మత్స్యకారుల సంఘం చొప్పదండి మండల అధ్యక్షులు నూనె శేఖర్, చొప్పదండి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, మంద రవి, కొక్కు కనక స్వామి,బి ఆంజనేయులు ఘనవేని లచ్చయ్య బాణవీని కుమార్,పిట్టల సాగర్, కీర్తి రాజు,చిల్ల శ్రీనివాస్,కుందేళ్ళ వెంకటేష్,గుండ్ల గౌతం, చీకట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటాం






**- కమిషనర్ శరత్‌చంద్ర**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 03 / అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వర్షాకాలాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రీ-మాన్సున్, మాన్సున్, పోస్ట్ మాన్సున్ సమయంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ మేరకు కార్పోరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్పోరేషన్‌లో నీరు నిలిచిపోయే నాలాలు, వ్యర్థాలతో మూతపడిన నాలాలను గుర్తించాలన్నారు. వెంటనే వాటికి మరమ్మతులు చేయాలన్నారు. అంతేకాకుండా వర్షాలకు వరదనీటితో మునిగిపోయే బస్తీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అధికారులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు, మేనేజర్ వీ.వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈ వీ.రాజ్ కుమార్, ఆర్ ఓ ఈ.మంజులత, ఎస్సై ఎస్.నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**- పోలీస్ కమిషనర్**



**ఖమ్మం/తల్లాడ జూన్ 3 (అక్షరంన్యూస్):** మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం జిల్లా వుందని, సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పీస్ కమిటీ సభ్యులతో సోమవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..బక్రీద్ పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో 7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. బక్రీద్ సందర్భంగా ఈద్గాలో ప్రార్థనకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని మున్సిపల్ అధికారులతో కలిసి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహరం అందజేస్తామని అన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%ఢ%ఆర్డర్ ప్రసాద్ రావు , ఏసీపీ ప్రసన్న కుమార్, గెంటెల విద్యసాగర్, కె. విజయపాల్ రెడ్డి, బి. రామకృష్ణ, యండీ అసాద్, ఎస్ డి. అయూబ్, యండీ. మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు..





**- వైరా ఏడిఏ కరుణశ్రీ**
**- నకిలీ విత్తనాలు అరికట్టేందుకు పలు దుకాణాలను తనిఖీ చేసిన ...ఏడిఏ**

**ఖమ్మం/వైరా జూన్ 3 (అక్షరంన్యూస్):** వైరా మండల పరిధిలోని తాడిపూడి గ్రామంలో వెంకటకృష్ణ ట్రేడర్స్ విజయలక్ష్మి ఎఫ్ పి నందు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ కరుణ శ్రీ మండల వ్యవసాయ అధికారి ఎస్ పవన్ కుమార్ ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ స్పూరియస్ నకిలీ విత్తనాలను అరికట్టే విధంగా మండలంలోని అన్ని విత్తన దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు విత్తనాల గురజాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం, విత్తన వ్యాపారులు కూడా రైతులకు సక్రమంగా బిల్స్ నమోదు చేస్తున్నారా లేదా చెక్ చేసుకోవటం వివిధ కంపెనీల విత్తన ప్యాకెట్ల వెరైటీలు లాట్ నెంబర్లు జీవోటీలు సరిగా ఉన్నాయా లేదా అని చెక్ చేయడం జరుగుతుందని తెలిపారు.విత్తన వ్యాపారల షాప్ మెయింటెనెన్స్ లో భాగంగా విత్తనాదికృత లైసెన్స్ డిస్ప్లే చేయడం అందుబాటులో ఉన్న వెరైటీలు స్టాక్ బోర్డు రాయటం స్టాక్ రిజిస్టర్ లో రోజువారి సేల్స్ నమోదు చేసి రైతు వారీగా సేల్ రిజిస్టర్ ని మెయింటైన్ చేయడం వంటి అంశాలన్నీ చెక్ చేసుకోవాలి తెలిపారు.

# మాజీ సర్పంచ్ భర్త అరాచకం






**-మా భూమిని కబ్జా చేయాలని చూస్తుండు?**
**-మాజీ సర్పంచ్ భర్తతో మాకు ప్రాణహాని ఉంది, అధికారులు తగిన చర్య తీసుకొని మాకు న్యాయం చేయాలి**
**-బాధితులు**

**ఓదెల/ పెద్దపల్లి జూన్ 03(అక్షరం న్యూస్) :** మాజీ సర్పంచ్ భర్త అరాచకం సృష్టిస్తున్నాడని మాభూమి సాగు చేస్తుంటే అచ్చి అడ్డుకొని ఈ భూమి దున్నద్దు చంపేస్తామని బెదిరిస్తూ మా భూమిని కబ్జా చేసి ఎందుకు ప్రయత్నం చేస్తున్నాడని అధికారులు బాధితులపై తగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరారు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన సామ భాగ్యమ్మ, కీ" శే"భద్రయ్య కుమారుడు సామ రాజేందర్ లకు కొలనూరు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 1751/డి/1/1, 5 గుంటల 25 పైసలు భూమి సామ రాజేందర్ పేరు మీద ఉందని అదేవిధంగా 1751/డి/1/2 ఐదు గుంటల భూమి సామ భద్రయ్య పేరుమీద ఉందని మొత్తం, పది గుంటల 25 పైసల భూమి ఉందని అన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సామ మనమ్మ తన భర్త భద్రయ్య గత పది సంవత్సరాల క్రితం మరణించాడని తమ ఆర్థిక పరిస్థితులు బాగా లేక భూమిని సాగు చేయలేక బీడు భూమిగా ఉంచడం జరిగిందని చనిపోగామొత్తం భూమి పట్టా భూమి ఉండగా భూమికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్స్ తమ పేరు మీద కలదని భాగ్యమ్మ తెలిపారు,ఇట్టి భూమిని సాగు చేసుకోవడానికి సోమవారం ట్రాక్టర్ తో దున్నే క్రమంలో తన సమీప ఉన్న బావ కొలనూర్ మాజీ సర్పంచ్ భర్త సామ శంకర్, తోపాటు తోట చంద్రయ్య అనే వ్యక్తి కూడా, ఇదే అదునుగా భావించి భూమి సాగు చేసుకొనివ్వకుండా అడ్డుపడి ఇట్టి భూమిలో మాకు వాట వస్తుందని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని దున్నడానికి వచ్చిన ట్రాక్టర్ ను తిరిగి పంపించడం జరిగిందని ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, వారి వల్ల మాకు ప్రాణహాని ఉందని, ఇట్టి భూమిని కబ్జ చేయడానికి ప్రయత్నిస్తున్నాడని సామ భాగ్యమ్మ మీడియా ముఖంగా ఆవేదన వ్యక్తం చేసింది, ఎలాంటి కాగితాలు లేకున్నా తనకు సంబంధించిన భూమి అని చెప్పి బెదిరిస్తున్నారని అన్నారు, మాజీ సర్పంచ్ భర్త ఢిల్లీ శంకర్ పై సోమవారం ఈ విషయమై పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, సామ కుటుంబ సభ్యులకు ఏదైనా అయితే మాజీ సర్పంచ్ భర్త దే బాధ్యత అని బాధితులు ఆరోపిస్తున్నారు, మాభూమి మాకు ఇప్పించి తగు న్యాయం చేయాలని అధికారులు డాక్యుమెంట్లు పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# హమ్ దో హమారే బారా... సినిమా విడుదలను ఆపాలి

- టీజర్ లో పవిత్ర దివ్య ఖుర్ఆన్ వాఖ్యానికి తప్పుడు వాఖ్యాన్ని జోడించి దుష్ప్రచారం
- ఇస్లాం లో మహిళలకు మహెూన్నత స్థానం
- మైనార్టీ జిల్లా అధ్యక్షుడు: ఎండీ. యాకూబ్ పాషా






**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జూన్.03/ అక్షరం న్యూస్:** 'హమ్ దో హమారే బారా' అనే హిందీ చిత్రాన్ని విడుదల కాకుండా ఆపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో సెన్సార్ బోర్డును కోరారు. ఈ నెల 7వ తేదీన విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా ముస్లిములను కించపరిచేలా ఉన్నదని, టీజర్ లో పవిత్ర దివ్య ఖుర్ఆన్ వాఖ్యానికి తప్పుడు వాఖ్యాన్ని జోడించి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ సినిమా వల్ల భారతీయ ముస్లిం సమాజానికి అప్రతిష్ట వస్తుందని, సమాజంలో మతసామరస్యం దెబ్బతింటుందని అన్నారు. అంతేకాకుండా మతసామరస్యానికి ఈ సినిమా విడుదల చేటు చేస్తుందని ఆయన ఆందోళన చెందారు. ట్రైలర్ లో పవిత్ర దివ్య ఖుర్ఆన్ పట్ల అపోహలు, అపార్థాలకు గురిచేసే సన్నివేశాలున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఇస్లాం ధర్మంలో మహిళలకు మహెూన్నత స్థానాన్ని ప్రసాదించడంతో పాటు, మహిళలకు ఆస్తిహక్కు కల్పించి, సమాజంలో సతీసహగమనమును నిర్మూలించిన ధర్మం ఇస్లాం అని పేర్కొన్నారు. అలాగే ముస్లిం మహిళలు అధిక సంతానాన్ని కలిగి ఉంటారన్న దాంట్లో వాస్తవం లేదని ఆయన తెలిపారు. ఈ సినిమా నిలుపుదల చేయాలని కోరుతూ మైనారిటీ కమిషన్ దృష్టికి తీసుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు.

# తాగునీటి వృధాపై సింగరేణి యాజమాన్యం స్పందించాలి

**- రహదారులపై సింగరేణి పైపులైన్ల లీకేజీలను అరికట్టాలి**
**- సింగరేణి జిఎంకు సిపిఐ కౌన్సిలర్ల బృందం వినతి పత్రం అందజేత**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జూన్.03/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ రహదారులపై , బస్తీలు, కార్మిక వాడల్లో సింగరేణి సంస్థ త్రాగునీటి సరఫరాకు ఏర్పాటు చేసిన పైపులైన్లకు ఏర్పడిన లీకేజీలను అరికట్టాలని సిపిఐ పక్ష కౌన్సిలర్లు, నాయకుల బృందం సింగరేణి అధికారులను కోరారు. ఈ మేరకు పట్టణ పరిధిలోని దుర్గకళామందిర్ సమీపంలో ఏర్పడిన పైపులైన్లు లీకేజి ప్రాంతాన్ని సోమవారం కౌన్సిలర్లు, నాయకుల బృందం సందర్శించింది. అనంతరం సింగరేణి సంస్థ సివిల్ జనరల్ మేనేజర్ రాజ్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాల దాహార్తిని తీర్చేందుకు సింగరేణి సంస్థ పైపులైన్లు ఏర్పాటుచేసి నీటి సరఫరా చేపడుతోందని, చాలా యేండ్ల క్రితం ఏర్పాటుచేసిన పైపులైన్లు కావడంతో లీకేజీలు ఏర్పడి త్రాగునీరు వృధా అవుతోందని, నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాజమాన్యం స్పందించి పైపులైన్లకు ఏర్పడిన లీకేజీలను అరికట్టాలని, క్రమంతప్పకుండా నీటి సరఫరా చేపట్టాలని కోరారు. ప్రతినిధి బృందంలో నాయకులు, కౌన్సిలర్లు గెద్దాడు నగేష్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, యూసుఫ్, బోయినవిజయ్ కుమార్, అజీజ్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల, ఆర్టిజన్స్ కార్మికుల సమస్యను పరిష్కరించాలి



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.03/ అక్షరం న్యూస్:** న్విద్యుత్ ఉద్యోగుల, ఆర్టిజన్స్ యొక్క సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ యాజమాన్యాలు తో టిఆర్.వీకే. ఎస్ సంఘానికి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలనీ కోరుతు డిమాండ్ లెటర్ ను టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర నాయకులు హైదరాబాద్ లోని సెక్రెటరియేట్ నందు తెలంగాణ ట్రాన్స్కో మరియు జెన్కో సిఎండి రిజ్వి మరియు తెలంగాణ జెన్కో డైరెక్టర్ హెచ్.ఆర్. అజయ్ ను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు.
ఈ కార్యక్రమం లో టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కెవి జాన్సన్ , కోడూరి ప్రకాష్, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శ్రీనివాస్, ఎస్పీ.డిసి.ఎల్ కంపెనీ కార్యదర్శి సి.కరంట్ రావు ,ఎన్. పి.డిసి.ఎల్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్బర్, నవీన్ వర్మ తదితరులు పాల్గొన్నారు .

## జూన్ 4 న మద్యం దుకాణాలు బంద్..

**- పోలీస్ కమిషనర్**



**ఖమ్మం/ తల్లాడ జూన్ 3 (అక్షరంన్యూస్):** జూన్ 4 న లోకసభ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 24 గంటల పాటు మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం (జూన్ 4 వ తేది) ఉదయం 6:00 గంటల నుండి బుధవారం (జూన్ 5 వ తేది) ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలని సూచించారు. వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా వుండేందుకు డ్రై డేగా ప్రకటించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ... శాంతియుత వాతావరణానికి సహకరించాలని సూచించారు.

## సిపిఐ సీనియర్ నాయకున్ని పరామర్శించిన చాడ



**కోహెడ/సిద్దిపేట,జూన్ 03(అక్షరం న్యూస్):** కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు వేల్పుల బాలమల్లు గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ కొద్ద రోజుల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి లో ఐసీయూలో చికిత్స పొడుతున్నాడు, అయన ఆరోగ్యం రోజు రోజుకు దెబ్బతిను తుందాని కుటుంబ సభ్యుల ద్వారా తెలుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాలమల్లు మరియు అయన కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఆయన ఆరోగ్యం గురించి నిమ్స్ డాక్టర్ లతో మాట్లాడినారు, అయన వెంట బాలమల్లు కుటుంబ సభ్యులు, మరియు చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు.

## హరీష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు



**కోహెడ/సిద్దిపేట, జూన్ 03(అక్షరం న్యూస్):** సిద్దిపేట తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి మరియు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి శాలువాతో సత్కరించి మేమేంటోను అందజేసి కోహెడ సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన గుండాల కృష్ణ ..



**ఖమ్మం/తల్లాడ జూన్ 3 (అక్షరంన్యూస్):** బి ఆర్ ఎస్ తెలంగాణా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా స్థానిక 33వ డివిజన్ లో పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన వారిగురించి గుర్తు చేశారు . ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు తోట వీరభద్రం,మలిశెట్టి వెంకటేశ్వర్లు,కస్తూరి లక్ష్మీనారాయణ, ముత్త బోయిన లక్ష్మీ నారాయణ, పులిపాటి సంపత్ తదితరులు పాల్గొన్నారు..

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మృతికి నివాళులు అర్పించిన జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 3 (అక్షరంన్యూస్):** అనారోగ్య తో మృతి చెందిన ప్రముఖ క్రీడల నిర్వాహకులు బి.హరినాధ రెడ్డి కి ,ప్రగతి మైదాన్ లో జరిగిన రాష్ట్ర బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ముగింపు అనంతరం భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ సంయుక్త గా నిర్వహించి న కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగుడెం జిల్లా యువజన, క్రీడల అదికారి ఎం.పరంధామ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ జిల్లా క్రీడల అభి వృది కి హరినాథ రెడ్డి ఎంతో కృషి చేసారని అయన అధ్వర్యంలో ఎన్నో అంతర్జాతీయ ,జాతీయ ,రాష్ట్ర టౌర్నమెంట్స్ జిల్లా లో నిర్వహించి ,చాలామంది క్రీడాకారులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు పొందటానికి కృషి చేశారని ,దాదాపు 50 సంవత్సరాలు జిల్లా లో క్రీడల అభివృద్ధికి కృషి చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కె.మహిధర్ కోశాధికారి రాసపల్లి రాజేంద్రాప్రసాద్ రాష్ట్ర బస్కెట్ బాల్ టోర్నమెంట్ అర్గనైజింగ్ ప్రెశిడెంట్ దార నగేష్ సెక్రటరి బాబు ,టీడీపీ మాజీ కౌన్సిలర్ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609